
తెలుగు జాతీయ దినపత్రిక
తెలంగాణ
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సోమవారం నవంబర్ 17 2025 | సంపుటి :03 | సంచిక :137 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,




# బిజీ బిజీగా ఇస్రో..

## చంద్రయాన్, గగన్‌యాన్‌లపై కీలక అప్‌డేట్



మిగతాది 2లో

# వైట్ కాలర్ టెర్రరిజం..

## హరియాణా వైద్యురాలి అరెస్టు





### దిల్లీ పేలుడు, వైట్ కాలర్ టెర్రరిజంపై గాలింపు చర్యలు

- హరియాణాకు చెందిన వైద్యురాలు ప్రియాంక శర్మను జమ్మూ కశ్మీర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.
- ఆమె జమ్మూ కశ్మీర్‌లోని ఓ ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్నారు.
- నిషేధిత ఉగ్ర సంస్థలతో సంబంధాలున్నట్లు ఇటీవల అరెస్టు అయిన వైద్యుడు అదీల్ అహ్మద్‌తో ఆమెకు పరిచయం ఉంది.
- అనంత్‌నాగ్‌లోని ఆమె వసతి గృహంపై దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు.
- మరిన్ని వివరాల కోసం ఆమె మొబైల్ ఫోన్, సిమ్ కార్డును ఫోరెన్సిక్ బృందాలు పరిశీలిస్తున్నాయి.

మిగతాది 2లో

## నవంబరు 18న శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల ఫిబ్రవరి కోటా విడుదల



- భక్తుల సౌకర్యార్థం ఫిబ్రవరి నెలకు సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవల కోటాను ఈ నెల 18వ తేదీ ఉదయం 10 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

పేజి 2లో

## రేపు, ఎల్లుండి పలు ప్రాంతాలకు భారీ వర్ష సూచన



నైరుతి బంగాళాఖాతంలో శ్రీలంక తీరంలో శనివారం అల్పపీడనం ఏర్పడింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. వీటి ప్రభావంతో బుధవారం వరకూ తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో, సోమ, మంగళవారాల్లో ఏపీలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని భారత వాతావరణ విభాగం తెలిపింది. సోమవారం శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు,

పేజి 2లో

# తెలంగాణ రాష్ట్రానికి ఫోర్త్ వండర్‌గా రామోజీఫిల్మ్‌సిటీ:

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రానికి ఫోర్త్ వండర్‌గా రామోజీఫిల్మ్‌సిటీ నిలిచిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రామోజీ గ్రూప్ సంస్థలు తెలంగాణకు గర్వకారణంగా నిలిచాయని పేర్కొన్నారు. ఆదివారం రామోజీ ఎక్సలెన్స్ జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. “రామోజీ అవార్డుల ఆలోచన చేసిన ఆయన కుటుంబ సభ్యులను అభినందిస్తున్నా. రామోజీ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని వారు భావించడం ప్రశంసనీయం. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరమంటే నాలుగు అద్భుతాలు గుర్తొస్తాయి. అందులో మొదటిది ఛార్మినార్, రెండోది గోల్కొండ, మూడోది హైటెక్ సిటీ, నాలుగు.. రామోజీ ఫిల్మ్‌సిటీ. తెలుగు సినీ పరిశ్రమ నంది అవార్డులతో మొదలై.. ఆస్కార్ అవార్డుల వరకు ఎదిగిందంటే ఈ ప్రాంతంలో కట్టిన స్టూడియోలతో పాటు రామోజీ ఫిల్మ్ సిటీ కూడా ఎంతో తోడ్పాటునందించింది.“ఈనాడు దిన పత్రిక 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఉదయం లేవగానే ఈనాడు పేపర్ చదవడం.. రాత్రి ఈటీవీ న్యూస్ చూసి నిద్రపోవడం రామోజీరావు తెలుగు ప్రజలకు అలవాటుగా మార్చారు.



మిగతాది 2లో

# రాజ్యాంగాన్ని అంబేడ్కర్ ఓ స్థిర పత్రంగా భావించలేదు:

## సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్

అమరావతి: ప్రాథమిక హక్కులకు భంగం కలిగితే కోర్టులను ఆశ్రయించే హక్కు రాజ్యాంగం కల్పించిందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏపీ హైకోర్టు న్యాయవాదుల ఆధ్వర్యంలో మంగళగిరిలో కార్యక్రమం నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. “సాంఘిక ఆర్థిక న్యాయ సాధన కోసం రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలను పొందుపరిచారు. రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభకు అప్పగిస్తూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చేసిన ప్రసంగం..

పేజి 2లో



## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే.. రైతులకు ఇబ్బందులు: హరీశ్‌రావు



సంగారెడ్డి: కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తెలంగాణ వ్యాప్తంగా రైతులు ఇబ్బందుల్లో పడ్డారని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. 85 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం.. ఇప్పటి వరకు కేవలం ఐదారు లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసిందన్నారు. వాటిలో కొన్ని బిల్లులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం మల్లారం గ్రామంలోని వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.

పేజి 2లో

## రాజ్‌భవన్‌లో ఉపరాష్ట్రపతికి తేనీటి విందు.. హాజరైన సీఎం, కేంద్రమంత్రులు



మిగతాది 2లో

హైదరాబాద్: ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ హైదరాబాద్ పర్యటన సందర్భంగా రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తేనీటి విందు ఏర్పాటు చేశారు. గవర్నర్ తేనీటి విందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ తదితరులు హాజరయ్యారు. అంతకు ముందు బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్, సీఎం.. ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు స్వాగతం పలికారు.

# సవాల్‌ను స్వీకరించి..

## ఇమ్మడి రవితోనే ఐబొమ్మ, బప్పం టీవీ వెబ్‌సైట్లు క్లోజ్!

హైదరాబాద్: పైరసీ సినిమాలకు వేదికగా మారిన ఐబొమ్మ, బప్పం టీవీ వెబ్‌సైట్లను సైబర్ క్రైమ్ పోలీసులు మూసివేయించారు. శనివారం అరెస్టయిన ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవితోనే వాటిని క్లోజ్ చేయించారు. వెబ్ లాగిన్స్, సర్వర్ వివరాలతో మూసివేశారు. ‘నా వద్ద కోట్ల మంది డేటా ఉంది. ఈ వెబ్‌సైట్ మీద ఫోకస్ చేయటం ఆపండి’ అంటూ గతంలో అతడు పోలీసులకు సవాల్ విసిరినట్లు సామాజిక మాధ్యమాల్లో ఓ లేఖ చక్కర్లు కొట్టింది. ఈ నేపథ్యంలో ఆ సవాల్‌ను స్వీకరించి ఇమ్మడి రవితోనే పోలీసులు ఆయా వెబ్‌సైట్లను క్లోజ్ చేయించడం గమనార్హం.




పేజి 2లో

# సంపాదకీయం

## బీహార్ ఫలితాలు ఏం చెబుతున్నాయి?

బీహార్ ఎన్నికల్లో బిజెపి, జెడియు ఎన్‌డిఎ కూటమి అసాధారణ ఆధిక్యతతో అధికారం నిలబెట్టుకుంది. 2020 ఎన్నికల్లో అతి పెద్ద పార్టీగా దరిదాపులకు చేరడమేగాక 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆధిక్యతతో పట్టు ప్రదర్శించిన ఆర్.జె.డి, కాంగ్రెస్, వామపక్షాల మహాగట్బంధన్ (ఎం.జి.బి)కు దారుణమైన ఎదురుదెబ్బ తగిలింది. ఎన్.డి.ఎ విజయం గురించి అంచనాలు చెప్పిన ఏ ఎగ్జిట్ పోల్ కంటే కూడా ఊహించని స్థాయిలో అధికంగా సీట్లు వస్తే, ఎం.జి.బి కి ఏ ఒక్కరు చెప్పిన దానికన్నా తక్కువగా సీట్లు వచ్చాయి. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ అనూహ్యమైన రీతిలో అయిదోసారి విజయం సాధించి పదోసారి ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. నితీష్ ఈ ఇరవై ఏళ్లలో అయిదుసార్లు అటూ ఇటూ మారిన మాట అటుంచి తిరుగులేని నాయకుడుగా ఆవిర్భవించాడనే ప్రచారం నడుస్తున్నది. నితీష్ కుమార్ తన 'ఎక్స్'లో మోడీకి సాష్టాంగ ప్రణామం చేస్తున్నట్టు ట్వీట్ చేయడం కొసమెరుపు. గతంలోనూ మోడీకి పాదాభివందనాలు చేసిన నితీష్ ఈ విధంగా 'ఎక్స్'లోనూ సంచలనం సృష్టించారన్నమాట. ప్రధాని మోడీ బిజెపి కేంద్రంలో విజయోత్సవ ప్రసంగం చేస్తూ తమ తదుపరి టార్గెట్ బెంగాల్ కైవశం అని ప్రకటించారు. వ్యక్తిగతంగానూ, పార్టీ పరంగానూ అగ్ర స్థానాన వున్న రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్.జె.డి) నాయకుడు తేజస్వి యాదవ్ ఓట్ల పరంగా తన ప్రథమ స్థానాన్ని నిలబెట్టుకున్నా సీట్లలో గతంలో వచ్చిన దాంట్లో సగంకన్నా పడిపోయింది. ఆయనతో జత కట్టిన కాంగ్రెస్ ఎన్నడూ లేనంత తక్కువ స్థానాలు తెచ్చుకున్నది. అందరినీ గెలిపించే ఎన్నికల వ్యూహకర్త, బీహారీయుడు ప్రశాంత్ కిశోర్ స్థాపించిన 'జన్ సురాజ్ పార్టీ' ఖాతా తెరవలేకపోయింది. లౌకిక వామపక్ష శక్తులకు ఈ ఫలితాలు నిరుత్సాహం కలిగించం ఒకటైతే కాంగ్రెస్‌ను నిర్ఘాంతపరిచాయి. ఎన్నికల కమిషన్ 'సర్'కు తొలి రంగస్థలంగా మారిన బీహార్‌లో%ొా%ఆ విషయమై కేసు సుప్రీంలో తుది పరిష్కారం కాకుండానే%ొా%పోరాటం ముగిసిపోయింది. ఎన్నికల ప్రకటనకు ఆరు నెలల ముందే ఆపరేషన్ సిందూర్‌పై తొలి ప్రకటన బీహార్‌లో వెలువడగా తుది దశ పోలింగ్‌కు ముందు రోజే ఎర్రకోట ముందు కారు విస్ఫోటనం కలవరం సృష్టించింది.

ఎం-వై జపం..మత రాజకీయం..

సమీక్షలు, విశ్లేషణలు ఏమైనప్పటికీ ఎన్నికల తీర్పును స్వీకరించి తగు పాఠాలు నేర్చుకోవడమే రాజకీయ పార్టీల, ప్రజల కర్తవ్యం. ఎన్నికల ప్రకటన ఇప్పుడో అప్పుడో అంటుండగా నితీష్ మహిళలకు పది వేల రూపాయల సహాయం అందించడం చాలా ప్రభావంగా చూపించడం సహజమే. దానికి ఎన్నికల సంఘం ఎలాంటి అభ్యంతరం చెప్పకపోవడం కూడా విశేషమే (ఎందుకంటే తమిళనాడులో లోగడ కొన్ని పథకాలు చేయబోతే అనుమతి నిరాకరించిన ఉదాహరణ వుంది.). మద్య నిషేధం కారణంగానూ ఆయన మహిళా ఓటర్లలో సదభిప్రాయం పొందినట్టు కనిపిస్తుంది. నితీష్‌కు మహిళలు, తేజస్వికి యువత ఓట్లు వేస్తారని భావించారు. ముస్లిం యాదవ్ (ఎం-వై) అనే ఫార్ములాను మహిళ-యువగా మార్చి చూపారు. నిజానికి నిరుద్యోగం, వలస బతుకులు రెండు తరగతులపైనా తీవ్రంగానే ప్రభావం చూపుతాయిగానీ బీహార్ రాజకీయ కథనం అలా నడుస్తూ వచ్చింది. ఓట్ల పరంగా 'సర్', పథకాల పరంగా 10 వేల వ్యవహారం రెండూ ఎన్నికల నేపథ్యంలోనే జరిగాయి. పాకిస్తాన్‌తో ఘర్షణ, మతవాద ప్రచారం భారీ ఎత్తున సాగింది. అందులోనూ స్వయంగా ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా అందుకు బాధ్యత తీసుకున్నారు. వలసల నివారణ, పేదరికం, భూ సమస్యలు, అత్యాచారాలతో సహా ప్రజా సమస్యలపై ఎం.జి.బి చేసిన ప్రచారం వీటి చాటున కొట్టుకుపోయింది. కేంద్రంలో మోడీ, పక్కనే యు.పి లో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం వుండగా ఉత్తరాదిన క్రమేణా హిందుత్వ రాజకీయాల పట్టు పెరుగుతున్నదనే నిజం కూడా బీహార్ ఫలితంలో ప్రతిబింబించింది. దానికి మరింత ఆజ్యం పోసేందుకు మజ్లిస్ రంగంలోకి దిగి ఆ ఓట్లు ఎం.జి.బి కి రాకుండా చేసింది. తనూ ఐదు స్థానాలు పొందింది. రెండు కూటములలోనూ చేరని పార్టీలు ఈ విధంగా పది శాతం వరకూ ఓట్లు తెచ్చుకోవడం ఫలితాన్ని చాలా ప్రభావితం చేసింది. వీటిలో కొన్ని పరోక్షంగా బిజెపి తో చేతులు కలిపాయి.

### ఎం.జి.బి పొరబాట్లు

ఎం.జి.బి వైపు నుంచి చూస్తే సీట్ల సర్దుబాటుకు తుది ప్రకటనకు అంతులేని ఆలస్యం జరిగింది. ఇందుకు మూడు పార్టీలు బాధ్యత వహించవలసి వుంటుంది. నిజానికి

## రేపు, ఎల్లుండి పలు ప్రాంతాలకు భారీ వర్ష సూచన

మొదటి పేజీ తరువాయి

తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు, ప్రకాశం, వైఎస్సార్ కడప జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది.

మంగళవారం నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు, ప్రకాశం, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని అంచనా వేస్తోంది.

అల్పపీడనం ప్రభావంతో దక్షిణ కోస్తా తీరం వెంబడి గంటకు 35 నుంచి 55 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. సోమవారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించింది.

ఈ నెల 21 నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశముంది. దీని ప్రభావంతో 24 నుంచి 27 వరకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు.

అరకులో 7 డిగ్రీల ఉష్ణోగ్రత..

రాష్ట్రంలో చలి తీవ్రత కొనసాగుతోంది. తెలంగాణ, ఒడిశా సరిహద్దుల్లోని పలు ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులో శుక్రవారం రాత్రి అత్యల్పంగా 7 డిగ్రీలు నమోదైంది. అదే జిల్లాలోని డుంబ్రిగుడలో 7.6, హుకుంపేట, ముంచంగిపుట్టులో 8.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## వైట్ కాలర్ టెర్రరిజం..

మొదటి పేజీ తరువాయి

దిల్లీ పేలుడు ఘటన తో అప్రమత్తమైన భారత బలగాలు దేశవ్యతిరేక శక్తుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నాయి. వైట్ కాలర్ టెర్రరిజంపైనా దృష్టి సారించాయి. ఈ క్రమంలోనే జమ్మూ కశ్మీర్‌లోని ఓ ప్రభుత్వ ఆస్పత్రిలో పని చేస్తున్న హరియాణాకు చెందిన వైద్యురాలు ప్రియాంక శర్మను అదుపులోకి తీసుకున్నట్లు అక్కడి పోలీసులు వెల్లడించారు. నిషేధిత జైషే మహ్మద్, అన్సార్ గజ్‌వత్ ఉల్ హింద్ ఉగ్ర సంస్థలతో సంబంధమున్న అదీల్ అహ్మద్, ముజమ్మిల్ షకీల్, షాహిన్ అనే ముగ్గురు వైద్యులను ఇటీవల అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వారిలో ఒకరైన అదీల్ అహ్మద్‌తో ఆమెకు పరిచయం ఉన్నట్లు పేర్కొన్నారు.

అనంత్‌నాగ్‌లో ప్రియాంక ఉంటున్న వసతి గృహంపై దాడి చేసి, ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి ఆమె మొబైల్ ఫోన్, సిమ్ కార్డును ఫోరెన్సిక్ బృందాలు పరీక్షిస్తున్నాయన్నారు. దాదాపు 200మంది కశ్మీర్ వైద్యులపైన, దేశవ్యాప్తంగా ప్రముఖ నగరాల్లోని కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో చదువున్న కశ్మీర్ విద్యార్థులపైనా నిఘా పెట్టినట్లు తెలిపారు.

**ప్రజలపైకి 'మదర్ ఆఫ్ సైతాన్'.. ఉగ్ర డాక్టర్ల కుట్ర..!**

ఎర్రకోటకు అతి సమీపంలో కారులో సంభవించిన భారీ పేలుడుతో దేశ రాజధాని నగరం దిల్లీ ఉలిక్కిపడింది . ఈ పేలుడుకు కారణమైన ఐ20 కారు నడిపిన వ్యక్తిని డాక్టర్ ఉమర్ నబీ అని పోలీసులు గుర్తించారు. అనంతరం అతడితో సంబంధమున్న ఐదుగురు వైద్యులను అదుపులోకి తీసుకున్నారు. వారందరికీ ఉగ్రసంస్థలతో సంబంధాలు ఉన్నట్లు తేలడంతో వారితో కలిసి చదువుకున్న, పని చేస్తున్న ఇతర డాక్టర్లపైనా నిఘా పెట్టారు. ఉగ్ర కుట్రలో ఫరీదాబాద్‌లోని అల్-ఫలా యూనివర్సిటీ సిబ్బంది పాత్ర ఉండడం, నిందితులకు సంబంధించిన మరో కారు కూడా అక్కడే లభ్యం కావడంతో క్యాంపస్‌లో భద్రత కట్టుదిట్టం చేయడంతోపాటు ముమ్మర తనిఖీలు చేపట్టారు. అదే కళాశాలలో చదివిన మరో ఇద్దరిని శనివారం ఎన్ఐఏ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

## రాజ్యాంగాన్ని అంబేడ్కర్ ఓ స్థిర పత్రంగా భావించలేదు:

మొదటి పేజీ తరువాయి



ప్రతి న్యాయవాదికి కంఠోపాఠం కావాలి. రాజ్యాంగాన్ని అంబేడ్కర్ ఓ స్థిర పత్రంగా చూడలేదు. కాలానుగుణంగా మార్పులు అవసరమనే భావించారు. అంశం ప్రాధాన్యతను బట్టి సవరణ విధానాలను పొందుపరిచారు. కొన్ని అంశాల్లో సవరణ సులభం.. కొన్ని అంశాల్లో చాలా కఠినం. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన మరుసటి ఏడాదే రిజర్వేషన్ల అంశంపై మొదటి సవరణ చేసుకున్నాం. రాజ్యాంగ సవరణ అంశంపై కేంద్రానికి, సుప్రీంకోర్టుకు మొదట్లో కొంత ఘర్షణ వాతావరణం ఏర్పడింది. కేశవానంద భారతి కేసులో రాజ్యాంగం మౌలిక స్వరూపాన్ని సవరించరాదని సుప్రీంకోర్టు చెప్పింది. 1975 వరకు ఆదేశిక సూత్రాల కంటే ప్రాథమిక హక్కులకే ఎక్కువ ప్రాధాన్యత ఉండేది. కేశవానంద భారతి కేసు తర్వాత ప్రాథమిక హక్కులతో పాటు ఆదేశిక సూత్రాలకూ సమ ప్రాధాన్యం దక్కింది. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా గతేడాది ఏడుగురు జడ్జిల సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు ఇచ్చింది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలోనూ క్రీమీలేయర్ విధానం ఉండాలన్నది నా అభిప్రాయం. పని ప్రదేశాల్లో మహిళలపై వివక్ష ఉండరాదని విశాఖ కేసు తీర్పులో సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. కొన్నేళ్లుగా మహిళలు న్యాయ విద్యలో బాగా రాణిస్తున్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల పట్ల ప్రజలకు అవగాహన ఉండాలి" అని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు.

## నవంబరు 18న శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల ఫిబ్రవరి కోటా విడుదల

మొదటి పేజీ తరువాయి

తిరుమల: భక్తుల సౌకర్యార్థం ఫిబ్రవరి నెలకు సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవల కోటాను ఈ నెల 18వ తేదీ ఉదయం 10 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. వీటి ఎలక్ట్రానిక్ లక్కీడిప్ కోసం 20న ఉదయం పది గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. అంగప్రదక్షిణ టోకెన్లను ఇదే విధానంలో నమోదు చేసుకున్నాక ఎలక్ట్రానిక్ డిప్ ద్వారా జారీచేస్తారు. లక్కీడిప్‌లో టికెట్లు పొందిన భక్తులు 22వ తేదీ మధ్యాహ్నంలోపు సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది. 21న ఉదయం పది గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవా టికెట్లు, వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటా మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు. 24న ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శన టికెట్ల కోటా, మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్ల కోటాను విడుదల చేస్తారు. 25న ఉదయం పదింటికి ప్రత్యేక ప్రవేశ దర్శనం రూ.300 టికెట్ల కోటా, మధ్యాహ్నం మూడింటికి అద్దె గదుల బుకింగ్ కోటా అందుబాటులో ఉంటుంది. భక్తులు https://ttdevasthanams.ap.gov.in లో మాత్రమే ఆర్జితసేవలు, సేవా టికెట్లను బుక్ చేసుకోవాలని తితిదే సూచించింది.

## సవాల్‌ను స్వీకరించి..

### ఇమ్మడి రవితోనే ఐబొమ్మ, బప్పం టీవీ వెబ్‌సైట్లు క్లోజ్!

మొదటి పేజీ తరువాయి

ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్ట్

ఇమ్మడి రవి వద్ద స్వాధీనం చేసుకున్న వందల హార్డ్ డిస్క్‌లను పోలీసులు విశ్లేషిస్తున్నారు. నిందితుడి బ్యాంక్ ఖాతాల వివరాలను పరిశీలిస్తున్నారు. ఇమ్మడి రవిని కస్టడీకి తీసుకుని మరిన్ని వివరాలు సేకరించాలని భావిస్తున్నారు. సోమవారం నాంపల్లి కోర్టులో కస్టడీ పిటిషన్‌ను పోలీసులు దాఖలు చేయనున్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే.. రైతులకు ఇబ్బందులు: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. దాదాపు రూ.1200 కోట్ల వరకు %మీిా% పెండింగ్ లో ఉంది. దాదాపు రూ.200 కోట్ల వరకు బోనస్ పెండింగ్‌లో ఉందని చెప్పారు. గత యాసంగి బోనస్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడ్ల కొనుగోలును వేగవంతం చేయాలన్నారు." మక్క రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. రాష్ట్రంలో మక్క కొనుగోళ్లను ఆలస్యం చేశారు. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షల ఎకరాల్లో మక్కలు పండించారు. ఇక పత్తి విషయానికొస్తే ఎకరానికి 7 క్వింటాళ్ల పత్తి మాత్రమే కొంటామంటే ఎలా? కొన్ని జిల్లాల్లో ఎకారానికి 11, 12 క్వింటాళ్ల పత్తి పండింది. వాళ్లు మిగతా పంటను ఏం చేయాలి? పత్తి రైతులు అప్పులతో ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి ఏర్పడింది. పత్తి రైతులను కేంద్రంలోని భాజపా ప్రభుత్వం, మక్క రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బంది పెడుతున్నాయి. తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా పంటలు దెబ్బతిన్న రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేయాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## తెలంగాణ రాష్ట్రానికి ఫోర్త్ వండర్‌గా రామోజీఫిల్మ్‌సిటీ:

మొదటి పేజీ తరువాయి

రాజకీయ నాయకులకు ఈ అలవాటు వ్యసనంగా మారింది. ఉదయం నాకు ఎన్ని పత్రికలు వచ్చినా ఈనాడు పేపర్ కచ్చితంగా చదువుతా. నిఖార్సైన నిజం ఏంటో తెలుసుకోవాలంటే ఈనాడు చదవాల్సిందే. ఇంటి వద్ద ఉన్నా.. ఎక్కడికి వెళ్లినా.. రాత్రి 9గంటలకు ఈటీవీ న్యూస్ తప్పనిసరిగా చూస్తా. వాళ్ల ఆలోచనలను కాకుండా.. జరిగిన వాస్తవాలను ప్రజలకు అందించాలన్న స్ఫూర్తి .. ఈనాడు, ఈటీవీలో కనిపిస్తుంది. పొంతన లేని వివిధ రంగాల్లో ఒకే వ్యక్తి రాణించడం చాలా కష్టం. రోజుకు 18 గంటలకు శ్రమించిన రామోజీరావు.. ఏ రంగంలో అడుగు పెట్టినా నంబర్ వన్‌గా నిలిచారు" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

ఇది నాకు దక్కిన గౌరవం: గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

రామోజీరావు పేరిట ఏడు అవార్డులు ఇవ్వడం ప్రశంసనీయమని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ప్రజాసేవ కోసం రామోజీరావు ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఏడు రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు దక్కడం ఆయా రంగాల్లో వారి కృషికి గుర్తింపు అని అన్నారు. అవార్డు గ్రహీతలంతా దీనిని ఓ బాధ్యతగా గుర్తించి సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని పిలుపునిచ్చారు.

రామోజీరావు 89వ జయంతిని పురస్కరించుకొని రామోజీ ఫిల్మ్ సిటీలో ఏర్పాటు చేసిన ఈ పురస్కారాల ప్రదాన కార్యక్రమానికి భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గౌరవ అతిథులుగా తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, బండి సంజయ్, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు పూర్వ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం @ 75 : యువశక్తితో భారత్ అగ్రస్థానం







75 ఏళ్ల భారత రాజ్యాంగంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ సదస్సుకు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్, ఏపీ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. సీఎం చంద్రబాబు సీజేఐ బీఆర్ గవాయ్కు స్వాగతం తెలిపారు. జ్యోతి ప్రజ్వలన చేసి సీజేఐ గవాయ్, ఏపీ సీజే ధీరజ్ సింగ్ ఠాకూర్, సీఎం చంద్రబాబు సదస్సును ప్రారంభించారు.

75 ఏళ్ల భారత రాజ్యాంగంపై జరిగిన సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... అమరావతిలో ఈ సదస్సు జరుగుతోందని, సీజేఐ బీఆర్ గవాయ్ కూడా మహారాష్ట్రలోని అమరావతి నుంచే వచ్చారని తెలిపారు. జస్టిస్ బీఆర్ గవాయ్ సీజేఐ స్థాయిలో ఉన్నా చాలా సింపుల్‌గా ఉంటారని, సమానత్వానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు. జస్టిస్ గవాయ్ మంచి మనస్సున్న వ్యక్తి అని, తన విధి నిర్వహణలో భాగంగా ప్రజలంతా గుర్తు పెట్టుకునేలా మంచి తీర్పులు ఇచ్చారని తెలిపారు. ఇలాంటి సందర్భంలో అంబేద్కర్ను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. తాను సీఎంగా, సీజేఐగా గవాయ్, ఏపీ సీజేగా ధీరజ్ సింగ్ ఠాకూర్ విధులను రాజ్యాంగబద్ధంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఛాయ్ వాలాగా జీవితాన్ని ప్రారంభించిన నరేంద్ర మోదీ ప్రధానిగా ఉన్నారంటే దానికి కూడా భారత రాజ్యాంగమే కారణమని తెలిపారు. ప్రధానిగా నరేంద్ర మోదీ అద్భుతమైన పనితీరు కనబరుస్తున్నారని తెలిపారు. సంస్కరణల తర్వాత ప్రజల ఆలోచనా విధానం మారిందని, పరిస్థితులు మారుతున్నాయని తెలిపారు. చాలా దేశాలు యువత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, కానీ భారతదేశానికి అలాంటి సమస్య లేదని, మన దేశంలో పెద్ద ఎత్తున మానవ వనరులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. భారతదేశాన్ని ప్రపంచంలో నెంబర్-1 స్థానంలో నిలిపేలా ప్రధాని పని చేస్తున్నారని, 2047 నాటికి ప్రపంచవ్యాప్తంగా భారతీయులు ప్రభావం చూపే స్థాయికి చేరుకుంటారని తెలిపారు.

సమాజంలో ఏమైనా తప్పిదాలు జరిగితే వాటిని సరిదిద్ది, ప్రజాస్వామ్యాన్ని రక్షించేది న్యాయ వ్యవస్థేనని తెలిపారు. సోషల్ మీడియా వచ్చాక ప్రతి ఒక్కరూ ఎడిటర్ అయిపోతున్నారని, వ్యక్తిత్వ హననాలకు పాల్పడుతున్నారని తెలిపారు. నేషన్ ఫస్ట్ అనే విధంగా అందరూ ఆలోచన చేయాలని, వన్ పర్సన్%-%వన్ ఓట్ అనేది అంబేద్కర్ ఇచ్చిన వరం అని తెలిపారు. ఓటు హక్కు విషయంలో పేద-ధనిక, లింగ బేధాలు లేని దేశంగా భారతదేశం ఉందని తెలిపారు. సోషల్ ఈక్వాలిటీ, ఎకనామిక్ ఈక్వాలిటీ ఉండే సమాజాన్ని తీర్చిదిద్దాల్సిన అవసరం కన్పిస్తోందని, ఈ రకమైన సమానత్వాన్ని సాధించడానికి పబ్లిక్ పాలసీలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఐటీని ప్రమోట్ చేయాలని విధాన నిర్ణయం తీసుకున్నామని, హైదరాబాద్ అభివృద్ధే దానికి నిదర్శనం అని తెలిపారు. ఇంకా పేద-ధనిక తారతమ్యాలు ఉన్నాయని, ఈ అంతరాలను తగ్గించేలా అందరూ ఆలోచన చేయాలని తెలిపారు. అందరికీ సమాన అవకాశాలు కలిగేలా చేయగలిగితే, ఈ తారతమ్యాలు మాయం అవుతాయని తెలిపారు. అందుకే తాను హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ రూపకల్పనకు ప్రణాళికలు రచిస్తున్నామని, దీనికి అందరి నుంచి సహకారాన్ని కోరుతున్నామని తెలిపారు. ప్రధాని మోదీ కూడా వసుధైక కుటుంబం గురించే మాట్లాడతారని, ప్రపంచంలో ఉన్న ప్రతి ఒక్కర్నీ మన కుటుంబ సభ్యులుగానే భావించాలని తెలిపారు. వసుధైక కుటుంబం భావన ఉండాలని, అలాగే ఒకరి సార్వభౌధికారంలో వేరే వారు జోక్యం చేసుకోకుండా పరిధులు దాటకుండా ఉండాలని తెలిపారు. ఈ విధానాన్ని ఎవరైనా అతిక్రమిస్తే చూస్తూ ఊరుకోవాల్సిన అవసరం కూడా లేదని, ఆపరేషన్ సింధూర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పిందని తెలిపారు. జస్టిస్ గవాయ్ లాంటి వారు దేశాభివృద్ధి కోసం నిరంతరం గైడ్ చేస్తూనే ఉండాలని తెలిపారు.

**సదస్సులో ఏపీ సీజే ప్రసంగం**

75 ఏళ్ల భారత రాజ్యాంగంపై జరిగిన సదస్సులో ఏపీ హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ...

భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత చాలా మైలురాళ్లు అధిగమించామని తెలిపారు. నాడు భారతదేశాన్ని బ్రిటిష్ పరిపాలించినా, భారతీయులకు జవాబుదారీతనంగా ఉండేవారు కాదని తెలిపారు. భారతీయ సంపదను దోపిడీ చేయడంతో పాటు, అణిచివేతకు గురి చేసేలా నాటి బ్రిటిష్ పాలకులు వ్యవహరించారని, అందుకే రాజ్యాంగం గురించి, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం పెద్ద ఎత్తున పోరాటం జరిగిందని తెలిపారు. భావోద్వేగ సమయంలో సొంత రాజ్యాంగం రూపకల్పన జరిగిందని తెలిపారు. ప్రజలందరికీ సమాన అవకాశాలు, జవాబుదారీతనం ఉండేలా రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు. పేదలకు, వెనుకబడిన వర్గాలు, మైనార్టీలకు వివిధ అంశాల్లో రక్షణ కల్పించేలా రాజ్యాంగాన్ని రాశారని, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించారని తెలిపారు. జాతీయ సమగ్రత, ప్రజాస్వామ్య భావన, సోషల్ ఇంటిగ్రేషన్ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని రాజ్యాంగ రచన చేశారని తెలిపారు. 395 ఆర్టికల్స్, 22 పార్టులు, 8 షెడ్యూళ్లతో రాజ్యాంగాన్ని రచించడంతో పాటు, సమాజంలో వచ్చే మార్పులకు అనుగుణంగా సవరణలు చేసుకునే అవకాశాన్ని కల్పించారని తెలిపారు. రాజ్యాంగానికి 1951 సంవత్సరంలో తొలి సవరణ చేస్తే, ఇప్పటి వరకు 106 రాజ్యాంగ సవరణలు జరిగాయని తెలిపారు. శంకరీ సింగ్, గోలక్ నాథ్, సజ్జన్ సింగ్, ఎస్సార్ బొమ్మై, కేశవానంద భారతీ వంటి కేసులు రాజ్యాంగంలో కీలక ఘట్టాలుగా నిలిచాయని తెలిపారు. మహిళా రిజర్వేషన్ల చట్టం, వర్క్ ప్లేసులో మహిళలపై వేధింపుల నిరోధక చట్టం, లోకాయుక్త చట్టం లాంటి వాటి ద్వారా న్యాయ వ్యవస్థలో మార్పులు వచ్చాయని తెలిపారు.

తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సోమవారం నవంబర్ 17 2025

# వివేకానంద నగర్ లోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప స్వాములకు వంటశాల ప్రారంభం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్ పల్లి అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఆదివారం మండల పూజలు ప్రారంభమైన సందర్భంగా ఆలయ చైర్మన్ వద్దేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి అయ్యప్ప స్వామి వారికి నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నంతరం వంటశాలలో ప్రారంభించారు. అయ్యప్ప స్వాములకు నవంబర్ 16'వ తేదీ నుంచి జనవరి 1'వ తేదీ వరకు రోజు మధ్యాహ్నం అన్న సమారాధన (బిక్ష) సాయంత్రం పడిపూజ అనంతరం అల్పాహారం ఏర్పాటు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదటిరోజు అన్న సమారాధన కార్యక్రమంలో రాజేశ్వరరావు గురుస్వామి పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించి సహబంతి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి సేవలో పాల్గొనడం ఒక మహోన్నతమైన అదృష్టమని, మండల కాలంలో భక్తులకు అన్నసమారాధన, పడిపూజలు, సేవా కార్యక్రమాలు మరింత భక్తిహర్షాలను పంచుతాయని తెలిపారు. ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కోసం అవసరమైన అన్ని చర్యలు చేపడతామని చెప్పారు. పరిపూర్ణమైన భక్తి భావంతో స్వామి దర్శనం పొందాలని ఆశీర్వదించారు.

# కూకట్పల్లిలో భూమా మహేశ్వర సామూహిక వ్రతాలు...

## – ప్రత్యేక పూజలు చేసిన వద్దేపల్లి రాజేశ్వరరావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లిలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కూకట్ పల్లి వీరశైవ లింగాయత్ సమాజ్ సభ్యులు నిర్వహించిన 10'వ సామూహిక ఉమామహేశ్వర వ్రతాలు లింగాష్టక పూజ మహోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి నిర్వాహకుల ఆహ్వానం మేరకు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆలయ పురోహితులు,నిర్వాహకులు రాజేశ్వర రావు గురుస్వామిని ఘనంగా సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.
భక్తి భావంతో సామూహికంగా చేసే పూజలు సమాజంలో ఐక్యత, శాంతి,ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయని,ఇలాంటి పవిత్ర కార్యక్రమాలు యువతలో ధర్మపరమైన చైతన్యాన్ని పెంచుతాయని,భవిష్యత్తులో మీరు చేసే మరిన్ని సామాజిక కార్యక్రమాలకు మా యొక్క సహకారం ఉంటుందని వద్దేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు.

# ఎన్కేర్ సుమన ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం...




– ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ ప్రాంతంలో ఎన్ కేర్ సుమన ఆసుపత్రి ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్. వంషిరెడ్డి నాయకత్వంలో నిర్వహించిన ఉచిత మెగా ఆరోగ్య శిబిరం ఆదివారం జరిగింది. నిర్వాహకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. స్థానిక ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని డాక్టర్ వంషిరెడ్డి వైద్య సేవల గురించి హెల్త్ క్యాంపుకు విచ్చేసిన ప్రజలకు వివరించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారిని కోరారు. ప్రజల ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి క్యాంపులు చాలా అవసరమని వద్దేపల్లి రాజేశ్వరరావు తెలిపారు. వారి ఆహ్వానాన్ని మన్నించి కార్యక్రమంలో పాల్గొన్నందుకు డివిజన్ అధ్యక్షుడు వంశీ రెడ్డి, వద్దేపల్లి రాజేశ్వరరావుని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొని వివిధ వైద్య పరీక్షలను వినియోగించుకున్నారు.

# కూకట్పల్లి అయ్యప్ప స్వామి దేవాలయంలో ధ్వజరోహణ కార్యక్రమం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్‌పల్లి అయ్యప్ప స్వామి దేవస్థానంలో మండల పూజ ప్రారంభం సందర్భంగా ఆదివారం 118 అయ్యప్ప స్వాములు మాల ధరించారు. అనంతరం మన్యశ్రీ అరుణ్ గురుస్వామి కరకమలములచే జరిగిన ధ్వజారోహణ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వర్ రావు గురుస్వామి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రతిరోజు అయ్యప్ప స్వాముల సౌకర్యార్థం అన్న సమారాధన కార్యక్రమం ప్రారంభించి అయ్యప్ప స్వాములకు మధ్యాహ్న భోజనం సాయంత్రం అల్పాహారం ఏర్పాట్లు చేస్తూ వంటశాలను ఆలయ చైర్మన్ రాజేశ్వరరావు గురుస్వామి ప్రారంభించారు.పవిత్రమైన 41 రోజుల వ్రతం, మండల పూజ గత 34 సంవత్సరాలుగా కూకట్ పల్లీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో, అయ్యప్ప స్వామి భక్తులు, అయ్యప్ప మండల పూజను ఆచరిస్తూ, ఆధ్యాత్మిక వ్రతం అత్యంత పవిత్రంగా విజయవంతంగా నిర్వహిస్తున్నారు.
మండల పూజ భక్తి,నిబద్ధతలకు ప్రతీకగా నిలిచే ఆచారమణి, అయ్యప్ప స్వామి భక్తుల హృదయాల్లో ప్రత్యేకమైన స్థానం కలిగిన ఆధ్యాత్మిక సాధన మండల పూజ అని వద్దేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి తెలియజేశారు.

# కొత్తగూడెం మెగా జాబ్ మేళా సక్సెస్

**సింగరేణి నవంబర్ 16( ):**
కార్పొరేట్ సామాజిక బాధ్యతలు భాగంగా నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా ను కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం కొత్తగూడెం బస్టాండ్ దగ్గర గల కొత్తగూడెం క్లబ్ ఫంక్షన్ హాల్ మైదానంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, ఐఆర్ఎస్ విశిష్ట అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ ఐఎఎస్, కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజు ఐపిఎస్, సింగరేణి డైరెక్టర్ లు ఎల్. వి సూర్యనారాయణ, కే.వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు ఐఎఎస్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేం రాజు, జిఎం (పర్సనల్)లు జీ.వి కిరణ్ కుమార్, ఎజిఎం మురళీధర్ రావు పాల్గొన్నారు.ముందుగా ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలను వెలిగించి అనంతరం ముఖ్య అతిథులు విశిష్ట అతిథులు చేతులు మీదుగా సింగరేణి ఆధ్వర్యంలో కొత్తగూడెంలో ఆదివారం నవంబర్ 16వ తేదీన నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమాము లో ఉన్న కంపెనీ హెచ్ ఆర్ స్టాల్స్ ని ప్రారంభించారు.ముఖ్య అతిథులుగా హాజరైన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళా ను ఇంత ఘనంగా నిర్వహించుటకు సహకరించిన సింగరేణి సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మరీ ముఖ్యంగా ఈ జాబ్ మేళా నిర్వహణకు సహకరించిన సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, ఐఆర్ఎస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఈ



సందర్భంగా తెలియజేశారు. అలాగే నిరుద్యోగ యువత కలల సాకారమే మా ప్రభుత్వ లక్ష్యం అని యువతకు ఉపాధి చూపించడం కోసం జాబ్ మేళాల నిర్వహిస్తున్నామని, రానున్న రోజుల్లో మరిన్ని ఉద్యోగాల అవకాశాలను కల్పించడం కొరకు కృషి చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాల కనుగుణంగా ప్రభుత్వ సంస్థ సింగరేణి సహకారంతో యువతకి ఉపాధి కల్పించేందుకు సత్తుపల్లి లో నిర్వహించిన ఈ జాబ్ మేళా కోసం హైదరాబాదు నుంచి 90 ప్రైవేట్ సంస్థలని ఇక్కడికి రప్పించిన సింగరేణి యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నేటి ఆధునిక కాలంలో యువత ప్రపంచంలో ఏ మూలన ఉద్యోగ అవకాశాలు ఉన్నా సరే వాటిని అందిపుచ్చుకోవాలని, కేవలం స్థానికంగానే ఉపాధి కోసం ప్రయత్నిస్తే అవకాశాలు తక్కువగా ఉంటాయని వారు పేర్కొన్నారు. సింగరేణి సహకారంతో రానున్న రోజుల్లో నగరంలో పలు కీలక మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని పేర్కొన్నారు .ప్రతి నిరుద్యోగి కూడా తమకు వచ్చిన అవకాశం వినియోగించుకుంటూ అంచెలంచెలుగా ఎదగాలని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అభిలాషించారు .
సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, ఐఆర్ఎస్ మాట్లాడుతూ ఇంత చక్కగా ఆర్గనైజ్ చేసిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని



సాంబశివరావు కి వారికీ బృందానికి అభినందనలు తెలియజేశారు అలాగే నిరుద్యోగ యువత ఈ యొక్క అవకాశాలను సద్వినియోగపరచుకొని వారి యొక్క కుటుంబాలకు ఆర్థిక లబ్ధిని చేకూర్చుకునే విధంగా చూసుకోవాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నేతృత్వంలో యువత ఉద్యోగ నియామకాల తో పాటు రాజీవ్ యువ వికాసం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా నైపుణ్యాల ను పెంపొందిస్తూ, ఉపాధి కల్పనకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.విశిష్ట అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ ఐఎఎస్, కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజు ఐపిఎస్ లు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఉద్యోగం తప్పనిసరిగా ఉండాలని మేము కూడా మధ్యతరగతి కుటుంబాల నుంచి చదువుకొని ఇప్పుడు ఉన్నత శిఖరాలను అవరోధించామని అలాగే మీరు కూడా చిన్న ఉద్యోగాలను చేరిన అందులో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నామని హాజరైన నిరుద్యోగ యువతీ యువకులకు తెలియజేశారు .
సింగరేణి సంస్థ డైరెక్టర్ లు మాట్లాడుతూ ఈ జాబ్ మేళా నిర్వహణను సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఐ ఆర్ఎస్ దిశ నిర్దేశాలతో ఈ కార్యక్రమం ను ఇంత చక్కగా నిర్వహించుకుంటున్నామని అన్నారు.ఈ జాబ్ మేళా నిర్వాహన కు ముఖ్య కారణం ఉద్యోగం లేని యువతకు సమాజంలో చిన్న చూపు ఉంటుందని, దాన్ని దూరం చేసి వారిలో ఆత్మవిశ్వాసం నింపేందుకు జాబ్ మేళా లను ఏర్పాటు చేసినట్లు వివరించారు .కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ ఈ జాబ్ మేళా నిర్వాహణ కు ముఖ్య కారణం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరిక మేరకు వారు అడిగిన వెంటనే కార్పొరేట్ సామాజిక బాధ్యత లో భాగంగా కేటాయించిన నిధులతో ఈ జాబ్ మేళా ను నిర్వహిస్తున్నామని ఈ జాబ్ మేళా వలన అనేక కుటుంబాలకు ఆర్థికలాబ్ధి చేకూరుతుందని మరి ముఖ్యంగా ఈ జాబ్ మేళాలో ఎటువంటి ప్రీవియస్ ఎక్స్పీరియన్స్ తో పని లేకుండా అందరికి ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నామని అలాగే నిరుద్యోగ యువతకు వారి ఆసక్తిని బట్టి వివిధ స్థానిక సుదూర ప్రాంతాలలో కూడా ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరిగిందని అన్నారు.
మొత్తం 8,500 మంది 90 కంపెనీ ల కొరకు ఆన్లైన్ ఆఫ్ లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా నిరుద్యోగ యువత చేసుకోగా అందులో 2,915 మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు.జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారికి ముఖ్య అతిథులు, విశిష్టాధితులు నియామక పత్రాలు అందజేశారు .హైదరాబాద్ కంపెనీలను కొత్తగూడెంకి తీసుకువచ్చి తమ పిల్లలకి ఉద్యోగ అవకాశాలు కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి సింగరేణి యాజమాన్యానికి స్థానికులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జీవి.కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు,ఇతర సంబంధిత కార్పొరేట్ కొత్తగూడెం ఏరియా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రేకాస స్టూడియో ఆధ్వర్యంలో ఘనంగా స్వరాభిషేకం వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
స్వరాభిషేకం ఆర్గనైజర్, ఫౌండర్, అడ్మిన్ శ్రావ్య శృతి నల్లూరి, ప్రేకాస స్టూడియో అధినేత సబిత మట్ల ఆధ్వర్యంలో అట్టహాసంగా స్వరాభిషేకం స్వరోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా సింగింగ్ మీట్ 2025 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ, ప్రముఖ గాయకుడు సీనియర్ జర్నలిస్ట్ బి.వెంకటేశ్వర్లు హాజరయ్యారు. గాయకులు పలువురు తన గాన, గంధర్వ, కంఠంతో శ్రోతలను ఉర్రూతలూగించారు. ఈ సందర్భంగా ఉప్పు సత్యనారాయణ మాట్లాడుతూ ఆధ్వర్యంలో స్వరాభిషేకం స్వరోత్సవం కరవోకే సింగింగ్ మీట్ 2025 కార్యక్రమం స్వరాభిషేకం ఆర్గనైజర్ ఫౌండర్, అడ్మిన్ శ్రావ్య





శృతి నల్లూరి అద్భుతంగా నిర్వహించారని కొనియాడారు. కరవోకే సింగింగ్ మీట్ 2025 కార్యక్రమంలో సీనియర్ గాయకుల నుంచి అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొని మధురమైన గానాలను ఆలపించి మానసికోత్సవాన్ని, ఉల్లాసాన్ని కలిగించారని కొనియాడారు. ఇదిలా ఉండగా స్వరోత్సవం కార్యక్రమం 2025 పర్ఫార్మర్ ఆఫ్ ది ఇయర్ గా ఎంపికైన ప్రముఖ సింగర్ ఎన్నారై దివ్య సుర్నిది కి ఘన సత్కారం జరిగింది. కరవోకే సింగింగ్ మీట్ 2025 కార్యక్రమంలో వి ఎస్ టి జనరల్ మేనేజర్ వెంకటేశ్వర రావు, సంతోష్, అవుగన నాగభూషణ్, జన విగ్నేష్, శ్రీనివాస్ రెడ్డి, ఉష, రిటైర్డ్ ఆఫీసర్ రామకృష్ణ, వినయ్, కార్తికేయ, నరహరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వరాభిషేకం 8వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఆర్గనైజర్, ఫౌండర్, అడ్మిన్ శ్రావ్య శృతి ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేసి అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావ్య శృతి మరియు పెర్ఫార్మర్ ఆఫ్ ది ఇయర్ ఎన్నారై దివ్య సుర్నిది, సీనియర్ జర్నలిస్ట్ బి.వెంకటేశ్వర్లు గాయకులను టీం స్వరాభిషేకం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఇది ఇలా ఉండగా స్వరాభిషేకం స్వరోత్సవం కార్యక్రమానికి ప్రేకాస స్టూడియో అధినేతలు ప్రేమ్, సబిత మట్ల లు అమూల్యమైన సహకారాన్ని అందించారు.

# బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలు

**హైదరాబాద్, తెలుగు వెలుగు, నవంబర్ 16:**
ఈ రోజు బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో జాతీయ పత్రికా దినోత్సవం ను రాష్ట్రీయ పత్రికాకార్మికుల మహాసంఘం (ఆర్.పి.యం.) ఆధ్వర్యంలో నిర్వహించారు. మహాసంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పవిత్ర మోహన్ సమంత్ రాయ్ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ఈ వేడుకను జరుపుకున్నారు.ఈ సందర్భంగా జర్నలిజాన్ని దేశంలోని నాలుగో స్తంభంగా అధికారికంగా గుర్తించాలని కోరారు. ప్రజలకు నిజాలను అందించేందుకు ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెప్పారు. విధుల్లో బెదిరింపులు, దాడులు, ఇబ్బందులు ఎదురైనప్పుడు జర్నలిస్టులకు రాష్ట్రీయ పత్రికాకార్మికుల మహాసంఘం (ఆర్.పి.యం.) అండగా ఉంటుందని తెలిపారు.జర్నలిస్టుల కోసం ఆరోగ్య సేవలు, వైద్య సదుపాయాలు, గృహ వసతి




వంటి ముఖ్య సంక్షేమ పథకాల కోసం మహాసంఘం రాష్ట్ర%-%కేంద్ర ప్రభుత్వాల వద్ద నిరంతరం పోరాడుతున్నట్లు చెప్పారు. జర్నలిస్టులందరూ ఐక్యతగా ఉండి, సమష్టిగా పోరాడాలి అని పిలుపునిచ్చారు.అదనంగా, నేషనల్ మీడియా కాన్ఫరెన్స్ ఐ ఎఫ్ ఎం ఎస్ (ఇండియన్ ఫెడరేషన్ ఫర్ మీడియం &




స్మాల్ న్యూస్‌పేపర్స్ ఆర్గనైజేషన్) ప్రతి రాష్ట్రంలో చురుకుగా పనిచేస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని రాష్ట్రీయ పత్రికాకార్మికుల మహాసంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ బి. శ్రీకాంత్ లాల్ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్మ, ఈ హీరేకర్ నరేష్, రాజేశ్ బడోని, ఆరోహి రావత్, అన్వర్, నరేష్ కుమార్, జగదీష్, శ్రీనివాస్, పురుషోత్తమ్, రాకేష్, అంజాద్, వీర శేకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# రామిరెడ్డి గారి కుటుంబ సభ్యులును పరామర్శించిన మంత్రి పొంగిలేటి ఎమ్మెల్యే జారే

**16.11.2025 – ఆదివారం**



అన్నపురెడ్డిపల్లి మండలం రాజాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, EX MPTC రామిరెడ్డి గారి తమ్ముడు మాల్లారెడ్డి గారి ఇటీవలే మరణించగా రాష్ట్ర మంత్రివర్యులు పొంటిలేటి శ్రీనివాసరెడ్డి గారి తో కలిసి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారు ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# అట్టహాసంగా 181వ నగర సంకీర్తన

**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 16:**




జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు నిర్వహించిన 181 వ నగర సంకీర్తన అట్టహాసంగా జరిగింది. స్థానిక హనుమాన్ మందిరం వద్ద ప్రారంభమైన సంకీర్తన గడ్డం గల్లీ మీదుగా శోభాయాత్ర సాగింది. శ్రీ కృష్ణ కీర్తనలు పాడుతూ నృత్యాలు చేస్తూ జరిగిన శోభాయాత్ర ఆద్యంతం భక్తులను తన్మయత్వంలో ముంచేత్తింది. హరేకృష్ణ మహామంత్ర జపం, ప్రభుపాదుల వారి ప్రార్థన, నర్సింహా హారతి తదితర కార్యక్రమాలు రసరమ్యకంగా జరిగాయి. ఇదే క్రమంలో జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోనూ పల్లె సంకీర్తన వైభవంగా జరిగింది.

తెలుగు-వెలుగు
సోమవారం నవంబర్ 17 2025

# హిందూపురంలో బాలకృష్ణ.. ఓ గెస్ట్ ఆర్టిస్ట్..!



- మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఏం అభివృద్ధి చేశారు?
- హిందూపురానికి తాగునీటి సమస్య తీర్చింది వైఎస్ఆర్
- పోలీస్, రెవన్యూ వ్యవస్థలను అడ్డుపెట్టుకుని బాలకృష్ణ పీఏల అరాచకం
- గతంలో పీఏలు బాలాజీ, శేఖర్ ఏం చేశారో అందరికీ తెలుసు
- కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో రావణకాష్టం
- పోలీసులు మీ ప్రతిష్టను దిగజార్చుకోవద్దు
- టీడీపీ గూండాల దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేయలేరా?
- మీరున్నది తెలుగుదేశం నాయకులకు ఊడిగం చేయడానికా?

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హిందూపురం

- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి మండిపాటు
- హిందూపురం శివారులో అనంత, పెద్దారెడ్డి, వైసీపీ నేతలను అడ్డుకున్న పోలీసులు
- నిరసనగా రోడ్డుపైనే బైఠాయించిన నాయకులు
- చివరకు అరెస్ట్ చేసి అనంతపురం తరలించిన పోలీసులు





**అనంతపురం/హిందూపురం, నవంబర్ 16 :**
తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి హిందూపురంలో ఆ పార్టీని గెలిపిస్తున్నా ప్రజలకు ఒరిగిందేమీ లేదని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. బాలకృష్ణ మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారని.. ఎన్నికలకు ముందు కుటుంబ సభ్యులతో రావడం, ఆ తర్వాత సినిమాలకు పరిమితం కావడం పరిపాటిగా మారిందన్నారు. హిందూపురం నియోజకవర్గానికి బాలకృష్ణ గెస్ట్ ఆర్టిస్ట్ అని వ్యాఖ్యానించారు. శనివారం హిందూపురంలో వైసీపీ కార్యాలయంపై టీడీపీ గూండాలు దాడి చేసిన విషయం తెలిసిందే. ఆదివారం పార్టీ నాయకులతో కలిసి అనంతపురం నుంచి హిందూపురానికి బయలుదేరిన అనంత వెంకటరామిరెడ్డిని ఆయన స్వగృహం వద్దే టూటౌన్ సీఐ శ్రీకాంత్, పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పోలీసుల తీరుపై మండిపడ్డ అనంత.. చివరకు హిందూపురం వెళ్లారు.

**హిందూపురం శివారులో అడ్డుకున్న పోలీసులు**

హిందూపురం పట్టణ శివారులోని ఇందిరమ్మ కాలనీ వద్దకు చేరుకోగానే అనంతతో పాటు తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్, యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, వైసీపీ అనంతపురం నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, యువజన విభాగం అనంతపురం నగర అధ్యక్షుడు శ్రీనివాస్ దత్త, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాకే శ్రీనివాసులు, ఇతర నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. పట్టణంలోకి అనుమతించేది లేదని తేల్చిచెప్పారు. ఆ క్రమంలో పోలీసులకు, అనంతకు మధ్య వాగ్వాదం జరిగింది. పార్టీ కార్యాలయంపై టీడీపీ మూకలు దాడి చేస్తే పరిశీలించేందుకు రాకూడదంటే ఎలా? అని సూటిగా ప్రశ్నించారు. తాము అల్లర్లు చేయడానికి వెళ్లడం లేదని, పార్టీ శ్రేణులకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. తమను అడ్డుకోవడం తగదంటూ రోడ్డుపైనే వైసీపీ నాయకులు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చివరకు పోలీసులు వారిని వాహనాల్లో అనంతపురం తరలించారు. అనంతపురంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు అనంతతో పాటు ఇతర నాయకులను తీసుకొస్తున్నారన్న సమాచారం అందుకున్న వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున కోర్టు రోడ్డుకు చేరుకున్నారు. పోలీస్ వాహనం రాగానే రోడ్డు మీద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులు అనంతను ఆయన స్వగృహానికి చేర్చి మళ్లీ బయటకు వెళ్లకుండా బందోబస్తు చర్యలు చేపట్టారు.

**కూటమి పాలనలో రావణకాష్టం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని రావణకాష్టంగా మారుస్తున్నారని అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. అనంతపురంలో ఆయన మీడియాతో మాట్లాడారు. హిందూపురంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై టీడీపీ గూండాలు, అల్లరి మూకలు దాడి చేసి సిబ్బంది, కార్యకర్తలను గాయపర్చారన్నారు. దాడిలో గాయపడ్డ వారితో పాటు పార్టీ శ్రేణులతో మాట్లాడేందుకు వెళ్తుంటే పోలీసులు అడ్డుకోవడం దారుణమన్నారు. ఎక్కడికక్కడ కీలక నాయకులను గృహ నిర్బంధం చేయడం ఏంటని ప్రశ్నించారు. తాము అల్లర్లు చేయడానికో, రెచ్చగొట్టడానికో వెళ్లలేదని స్పష్టం చేశారు. తమపై పోలీసులు జులుం ప్రదర్శించి అరెస్ట్ చేశారన్నారు. పోలీసులున్నది టీడీపీ నాయకులకు తొత్తుగా ఉండాలని కాదన్నారు. టీడీపీ గూండాలు ఏం చేసినా పట్టించుకోరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ వ్యవస్థను టీడీపీకి ఊడిగం చేయడానికి ఏర్పాటు చేయలేదన్న విషయాన్ని గుర్తించుకోవాలని సూచించారు. పోలీసులు తమ ప్రతిష్టను వాళ్లే దిగజార్చుకుంటున్నారని మండిపడ్డారు. అధికారం ఉందనో..పశుబలం ఉందనో తమ గొంతు నొక్కాలంటే అది ఎవరి తరం కాదని టీడీపీ నాయకులను హెచ్చరించారు. ఈ రోజు వాళ్లు నాటుతున్న విత్తనమే మహావృక్షమవుతుందన్నారు. మీ వికృత చేష్టలు, అధికార దురహంకారానికి ఎవరూ తలొగ్గమని స్పష్టం చేశారు. పోలీసులు రెడ్‌బుక్ రాజ్యాంగం కాకుండా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయాలని సూచించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు.

**ప్రజల పక్షాన ఉంటాం..ఎవరికీ భయపడం..!**

హిందూపురంలో పోలీస్, రెవెన్యూ వ్యవస్థలను అడ్డుపెట్టుకుని ఎమ్మెల్యే బాలకృష్ణ పీఏలు అరాచకం చేస్తున్నారని అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలకృష్ణ నియోజకవర్గానికి ఏం చేశారని ప్రశ్నించారు. హిందూపురం పట్టణానికి తాగునీటి సమస్య తీర్చిన ఘనత కూడా వైఎస్ రాజశేఖరరెడ్డికి దక్కుతుందని గుర్తు చేశారు. గతంలో బాలకృష్ణ పీఏలుగా ఉన్న శేఖర్, బాలాజీలు హిందూపురంలో ఏం చేశారో అక్కడి ప్రజలకు తెలుసన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన ఉంటుందని, ఎవరికీ భయపడేది లేదని తెలిపారు.

## పోలీస్-జర్నలిస్టుల మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ -

**- జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్**

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 16**
మెదక్ జిల్లా జాతీయ జర్నలిస్టుల దినోత్సవం సందర్భంగా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు సిబ్బంది జర్నలిస్టుల మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు జట్లు ఉత్సాహంతో పాల్గొని క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాయి.
మ్యాచ్ ప్రారంభానికి ముందుగా రెండు జట్లు గ్రౌండ్‌కు చేరుకున్నాయి. మొదట టాస్ గెలిచిన జర్నలిస్టుల జట్టు కెప్టెన్ నరేష్ బ్యాటింగ్ ఎంచుకున్నారు. ప్రతిభావంతమైన షాట్లతో జర్నలిస్టుల జట్టు 15.5 ఓవర్లలో 101 పరుగులు 10 వికెట్లు కోల్పోయారు.
తదుపరి ఇన్నింగ్స్‌లో 102 పరుగుల లక్ష్య ఛేదనలో భాగంగా పోలీస్ జట్టు క్రమబద్ధంగా రన్స్ సాధిస్తూ ముందుకు సాగింది. 2 వికెట్లు మాత్రమే కోల్పోయి, 11.4 ఓవర్లలో లక్ష్యాన్ని చెదించగలిగింది. చివరి పరుగును స్వయంగా జిల్లా ఎస్పీ శ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ చేసి జట్టుకు విజయాన్ని అందించారు. మ్యాచ్‌లో అత్యధిక పరుగులు చేసిన నరేష్ ఆర్ఎస్ఐ గారికి "మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్" బహుమతిని,





రన్నరప్‌గా నిలిచిన జర్నలిస్టుల జట్టుకు, విన్నర్‌గా నిలిచిన పోలీస్ జట్టుకు జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ఐపీఎస్ మెదక్ ఎమ్మెల్యే బహుమతులను అందజేశారు .జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యానికి, మానసిక ప్రశాంతతకు, జట్టు భావన అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. పోలీస్-మీడియా సంబంధాలు మరింత బలోపేతం కావడానికి ఇలాంటి



స్నేహపూర్వక కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో మెదక్ పోలీస్ కార్యాలయం ప్రాంగణంలో అత్యాధునిక ప్రమాణాలతో ఏర్పాటు చేస్తున్నా క్రికెట్ గ్రౌండ్ ను అతి త్వరలో ఒక అంతర్జాతీయ క్రికెట్ ప్లేయర్ తో ప్రారంభింప చేస్తామన్నారు. జిల్లా యువత కు ఉచిత క్రికెట్ కోచింగ్ క్యాంపు లు నిర్వహించే విధంగా కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని స్నేహపూర్వహక మ్యాచ్ లు నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు.ఈ ఫ్రెండ్లీ మ్యాచ్ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ శ్రీ. ఎస్ మహేందర్ మెదక్ డియస్పి ప్రసన్న కుమార్ తూప్రాన్ డియస్పి నరేందర్ గౌడ్ ఏఆర్ డియస్పి రంగా నాయక్ , సీఐ లు వెంకట రాజా గౌడ్ , రాజా శేఖర్ రెడ్డి , జర్జ్ , ఆర్ఐ లు శైలందర్ , రామకృష్ణ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేష్ గౌడ్ జర్నలిస్ట్ మిత్రులు, పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేదవాడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమైంది -జారే

**16.11.2025-ఆదివారం**





అశ్వారావుపేట నియోజకవర్గం పరిధిలోని ములకలపల్లి మండలం, శ్రీతారాంపురం గ్రామంలో దుబ్బ బుల్లెమ్మ గారి ఇందిరమ్మ ఇల్లును ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారి చేతుల మీదుగా గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది.పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఇళ్లను ఎమ్మెల్యే గారు ప్రారంభోత్సవం చేసి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం, ఎమ్మెల్యే గారు కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ గారు,మాజీ సర్పంచ్ రవి గారు,సురభి రాజేష్ గారు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## కూకట్పల్లి నియోజకవర్గ బ్రాహ్మణ సేవా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో కార్తీక సమారాధన బ్రాహ్మణ సమ్మేళనం...






**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గ బ్రాహ్మణ సేవా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో కార్తీక సమారాధన బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కెపిహెచ్బి కాలనీలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ వాణిదేవి, కెపిహెచ్బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వి సుబ్బారావు, కోదండరామయ్య, పంచ గంగేశ్వర్, ప్రతాప్, సూర్యనారాయణ, ఆనంద్, సి వి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విజయం ఏ ఒక్కరి సొత్తు కాదు. అందరికీ సాధ్యమే

**- తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం ఏ కరీం.**

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 16**
యువతీ యువకుల జీవితంలో ఆత్మవిశ్వాసమే ఆయుధంగా నిలుస్తుందని, కొత్త ఆలోచనలతో ఆత్మవిశ్వాసం పెంపొందించుటకు మానసిక సవాళ్లను ఎదుర్కొని సిద్ధంకావాలని. భవిష్యత్తు పై దుష్ప్రభావాన్ని కలిగించే ఆలోచనలతో అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం ఏ కరీం అన్నారు. యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ , మేరా యువ భారత్ తెలంగాణ ఆధ్వర్యంలో హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని కోఆపరేటివ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో జాతీయ స్థాయిలో గిరిజన యువజన మార్పిడి కార్యక్రమాన్ని మానసిక వ్యక్తిగతతో పాటు సమాజ అభివృద్ధి ఒక మెట్టు ఉండేలా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్




ఎం ఏ కరీం ప్రధాన శిక్షకులుగా పాల్గొని యువతీ యువకుల కోసం మానసిక శక్తివంతమైన ఆచరణాత్మక సెషన్ ప్రయోగాత్మక పద్ధతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ డాక్టర్ ఎం ఏ కరీం మాట్లాడుతూ యువత మనోవికాసాన్ని పెంపొందించుకుని మానసిక ఒత్తిడిని అధిగమిస్తే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోగలరని, తన వ్యక్తిగత స్థాయికి తగినట్టుగా నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి చేయాలని అన్నారు. అవకాశాలన్నింటిని అదృష్టంగా భావించాలని, అలాగని అవి వారసత్వాలు కూడా కావని వాటిని పట్టుదలతో సాధించుకోవాలి అని ఆయన స్పష్టం చేశారు. అవకాశాలు అన్ని రంగాలలో ఉన్నాయని వాటిని అందుకోవాలన్న తపన ఉంటే అవి అందరి సొత్తు అని అన్నారు. విజయం ఏ ఒక్కరి సొత్తు కాదు అది అందరికీ సాధ్యమే అని నిరూపించారు. డిజిటల్ , అంతర్జాల రూపంలో ఎదురయ్యే మానసిక వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత సైకలాజికల్ అసిస్మెంట్ టెక్నిక్స్ లను మనసు మళ్లింపు విధి విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కరీం ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా యువజన అధికారిని కుష్బూ గుప్తా పూర్తి స్థాయిలో తన బాధ్యతలను నిర్వహించి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. హైదరాబాద్ జిల్లా యువజన ప్రతినిధి మనోజ్ తన అద్భుత వ్యాఖ్యానంతో సభికులను ఆకట్టుకున్నారు. కార్యక్రమ నిర్వహణలో యువజన సంఘాల ప్రతినిధులు, యూత్ వాలంటీర్స్ పవన్, రుత్విక్, రాకేష్, అజిత్, తరుణ్, జగన్, మధు, శివ అత్యంత కీలకమైన పాత్ర పోషించారు. అనంతరం కుమారి పావని కథక్ నృత్య ప్రదర్శన, కుమారి లిఖిత సెమీ క్లాసికల్ డ్యాన్స్ అందరిని ఆకట్టుకునే విధంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిస్సా, జార?ండ్, ఛత్తీస్గడ్ రాష్ట్రాల నుంచి విచ్చేసిన యువజన ప్రతినిధులు, ఆయా రాష్ట్రాల నుంచి విచ్చేసిన యువతీ యువకులు పాల్గొన్నారు.

## దస్తగిరి కుటుంబానికి ఆర్థిక సహాయం

**తెలుగు వెలుగు గోదావరిఖని నవంబర్ 16:**
గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఎంతో కాలంగా పనిచేస్తూ అనారోగ్య కారణాల రీత్యా ఇటీవల మరణించిన దస్తగిరి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. గోదావరిఖని టీబీజీకేస్ కేంద్ర కార్యాలయంలో దస్తగిరి కుమారుడు సమీర్ కి టీబిజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఎంతోకాలంగా గోదావరిఖని ప్రెస్ క్లబ్లో దస్తగిరి తన సేవలు అందించారని వారు మరణించడం బాధాకరమని పేర్కొన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబిజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, కోశాధికారి చెల్పూరి సతీష్, వాసార్ల జోసెఫ్ తదితరులు

తెలుగు-వెలుగు
సోమవారం నవంబర్ 17 2025

# అయ్యప్పలో హైడ్రా


## చర్యలు తీసుకోకుండా చేతులు కట్టేస్తుంది ఎవరు...?

### అధికారులకు కల్పవృక్షంగా మారిన అక్రమ నిర్మాణాలు...!





- అక్రమ నిర్మాణాల్లో అయ్యప్ప సొసైటీని మించినదీ లేదు....! ?
- ట్రస్టు భూమిలో నిర్మాణాలే చెపట్టవద్దు..!
- అధికారుల అండతోనే చెలరేగిపోతున్న అక్రమ నిర్మాణదారులు
- హైడ్రా కమిషనర్' అన్నీ అక్రమాలేనని" తేల్చినా ఆగని నిర్మాణాలు....
- అయ్యప్ప సొసైటీ అత్యంత అవినితి సర్కిల్ గా చందానగర్
- జీరో అనుమతులతొ చెలరేగిపోతున్న బిల్డర్లు
- దాదాపు 2000కు పైచిలుకు అక్రమనిర్మాణాలు
- స్పందించక పోవడం పట్లా ఆంతర్యం ఏమిటి...?
- చైర్మెన్ " లా" అవినీతి తిమింగలా లా ...!
- జిల్లా కలెక్టర్ సైతం ఆగ్రహం...
- అధికారుల పై మండి పడ్డా కమిషనర్...
























**తెలంగాణ తెలుగు వెలుగు ప్రత్యేక ప్రతినిధి**
అయ్యప్ప ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని వాటి జోలికి పోవడం లేదా రంగనాథ...? అయ్యప్ప సోసైటీలో వెలుస్తున్న నిర్మాణాలు అన్ని అక్రమమా...? సక్రమమా...? అని స్థానికులు నిలదీస్తున్నారు. ఈ నిర్మాణాలు హైడ్రా పరిధిలోకి రాద వారికి అక్కడకు రా.. రా.. పేదల ఇల్లే గుర్తుకొస్తాయా నిబంధనలు అంటూ ధ్వజమెత్తుతున్నారు. ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఉదరగొడుతున్న హైడ్రా అయ్యప్ప సొసైటీలో వెలుస్తున్న అక్రమ భవంతుల జోలికి ఎందుకు వెళ్లడం లేదని స్థానికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు, ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు జరగకూడదని సుప్రీంకోర్టులో కేసు పెండింగ్ ఉన్నప్పటికీ వాటిని ధిక్కరిస్తూ ఇష్టానసారంగా అందమైన భవంతులు నిబంధనలకు విరుద్ధంగా అట్టు గోలిగా పది అంతస్తుల వరకు వెలుస్తున్నాయి అయినప్పటికీ జిహెచ్ఎంసి అధికారులు గాని హైడ్రా అధికారులు కానీ కన్నీటి కూడా చూడడం లేదని దొరికిన కాడికి దోచుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నిర్మాణాలు హైడ్రా దృష్టికి రాలేదా లేక ఈ అక్రమ నిర్మాణాల వెనుక ఎవరైనా అనకొండలు ఉన్నాయా అందువల్లనే చర్యలు తీసుకోవడం లేదా అన్న విమర్శలు బలంగానే తలెత్తుతున్నాయి. హైడ్రా అధికారులు అయ్యప్ప సొసైటీలోకి వచ్చి ఒక నిర్మాణాన్ని కూల్చమనండి ప్రభుత్వాలే తల కిందులు అవుతాయని బిల్డర్లు హైడ్రాధికారులకి సవాల్ విసురుతున్నారు. తెలంగాణలో హైడ్రా అంటేనే హడల్ హడల్ అలాంటిది అయ్యప్ప సొసైటీ, సర్వే ఆఫ్ ఇండియా ట్రస్ట్ భూములలో విచ్చలవిడిగా ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు పూర్తిగా వ్యతిరేకంగా నిర్మాణాలు వెలుస్తున్న ఎందుకు హైడ్రా కన్నీటి చూడటం లేదు, దీని వెనుక ఉన్న కారణం ఏమిటి అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నగరంలోని అన్ని ఏరియాలలో అక్రమంగా వెలిసిన భవంతులను ఎవరికి తలవంచకుండా కూలుస్తున్న అధికారులు అయ్యప్ప సొసైటీ లో మాత్రం ఎందుకు అడుగుపెట్టడం లేదు చర్యలు తీసుకోవడం లేదు అంటూ విమర్శిస్తున్నారు. ఇక్కడ వెళుతున్న నిర్మాణాలు సక్రమమేనా..? ఈ భూమి సరైనదేనా..?

**అక్రమ నిర్మాణాలకు అక్రమ విద్యుత్తు ...?**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అక్రమ నిర్మాణాలకు అక్రమ విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లు ఇవ్వడంఏమిటని పలువురు ఆరోపిస్తున్నారు. చిన్న మీటర్ ఇవ్వాలంటేనే వాటికి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఉన్నాయా ప్రభుత్వ భూమి ప్రైవేటు భూమియ సక్రమంగానే నిర్మాణాలు ఉన్నాయా జిహెచ్ఎంసి నుండి ఎన్ ఓ సి సర్టిఫికెట్ ఉందా ఇవన్నీ ఉంటేనే విద్యుత్తు ట్రాన్సర్లు, మీటర్లు, ఇస్తాం అంటున్న అధికారులు మాత్రం ఇక్కడ ఇంత పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే వాటికి ట్రాన్స్ఫార్మర్లు మీటర్లు ఎలా ఇస్తున్నారని స్థానికులు నిలదీస్తున్నారు. జిహెచ్ఎంసి నుండి ఎన్వోసీ సర్టిఫికెట్లు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు చూసే మీటర్లు ట్రాన్స్ఫార్మర్లు ఇస్తున్నారా అంటూ మండిపడుతున్నారు. ఒకవైపు జిహెచ్ఎంసి అధికారులు ఎలాంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం లేదు మీటర్లు ట్రాన్స్ఫార్మర్లు ఎలా ఇస్తున్నారని వ్యక్తిత్వ అధికారులను నిలదీస్తున్నారు. తలా పాపం ఇలా పిడికెడు అన్న చందంగా మారిందని ఎవరికి దొరికిన కాడికి వారు దోచుక తింటున్నారని బహిరంగంగానే విమర్శలు తలెత్తుతున్నాయి.

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే అత్యంత ఖరీదైన మాదాపూర్ లో అక్రమ నిర్మాణదారులు చెలరేగిపోతున్నారు.. వివాదాస్పద మాదాపూర్ గురుకుల్ ట్రస్ట్ భూముల్లో గత ప్రభుత్వాలు నిర్మాణాలు చేపట్టకుండా కఠినంగా వ్యవహారించగా, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం రావడంతోనే స్వేచ్ఛ లభించిన నిర్మాణదారులు ఖాళీ స్థలాలను కనిపించకుండా మాయం చేస్తున్నారు. గోడ కట్టేందుకు సైతం అనుమతి లేని అయ్యప్ప సొసైటీ గురుకుల్ ట్రస్ట్ భూముల్లో ఏ సందు చూసినా ఆకాశమే అద్దుగా అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి. ఆక్రమ నిర్మాణాలను అడ్డుకోవలసిన చందానగర్ టౌన్ ప్లానింగ్ విభాగం అక్రమ నిర్మాణదారులు ఎర వేస్తున్న అవినీతి సొమ్ములో మునిగి తేలుతుండడంతో అయ్యప్ప సొసైటీలో ఆక్రమ నిర్మాణాలకు అడ్డుఅదుపు లేకుండా పోతుంది. గురుకుల్ ట్రస్ట్ అయ్యప్ప సొసైటీ కారణంగా గ్రేటర్ హైదరాబాద్ లోనే అత్యంత అవినీతిమయ సర్కిల్ గా చందానగర్ సర్కిల్ నేడు వెలుగొందుతుంది. గ్రేటర్ ఆదాయానికి కోట్లల్లో దండీ కొడుతూ అనుమతి లేకుండా జీరో పర్మిషన్ తో సేలర్ 6, 7 అంతస్తుల భారీ భవనాలను నిర్మిస్తున్నారు. ఒక్క అయ్యప్ప సొసైటీలోనే దాదాపు 2000 లకు పైచిలుకు అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయంటే అధికారుల అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. గ్రేటర్ హైదరాబాద్ లోనే అత్యంత కీలకమైన శేరిలింగంపల్లికి జోనల్ కమిషనర్ గా హేమంత్ సాదేవ్ బోర్కడే రావడంతో జోన్ పరిధిలోని సర్కిళు ,, టౌన్ ప్లానింగ్ విభాగం ప్రక్షాళన చేపట్టారు. చందానగర్ డిప్యూటీ, కమిషనర్ నుంచి, టౌన్ ప్లానింగ్ ఏసీపీ, టీపీఎస్, చైర్మెన్ లు చేపట్టిన అధికారులు అక్రమ నిర్మాణాల మీద ఉక్కుపాదం మోపడం ఖాయమని అంతా భావించారు. కానీ వాస్తవ పరిస్థితి అందుకు విరుద్ధంగా మారింది. జోనల్ స్థాయిలో, సర్కిల్ పరిధిలో కొత్త అధికారులు భాధ్యతలు స్వీకరించడం అక్రమార్కులకు వరంగా మారింది. కాలనీల్లో పర్యటించని అధికారులను ఇంటికి పంపిస్తామని ఓవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరిస్తుండగా, మరోవైపు వెస్ట్ జోన్, చందానగర్ సర్కిల్ అధికారులు కార్యాలయ గడప దాటకపోవడం కిందిస్థాయి సిబ్బందికి ఆలుచుగా మరడంతో నిర్మాణదారులు ముట్టజెప్పే అవినీతి సొమ్మును అలవాటుపడి సొసైటీ భూముల్లో అవినీతికి పలుపడుతున్న అక్రమార్జులకు అండగా ఉంటూ తమ జేబులు నింపుకుంటున్నారు.

**శేరిలింగంపల్లి అక్రమలులేని సర్కిల్ గా మరేదెప్పుడు... ?**

స్వయంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ సైతం అయ్యప్ప సొసైటీలో నిర్మిస్తున్న నిర్మాణాలన్నీ అక్రమాలేనని తేల్చినా ఇక్కడి అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట పడడం లేదు. గత కొన్ని రోజుల క్రితం అక్రమ నిర్మాణాన్ని నేలమట్టం చేసిన హైడ్రా కమిషనర్ అయ్యప్ప సొసైటీలో కొనసాగుతున్న నిర్మాణాలన్నీ అక్రమ నిర్మాణాలేని తేల్చి చెప్పారు. ఓవైపు జిహెచ్ఎంసి అనుమతులతో చేపట్టిన

**- అయ్యప్ప సొసైటీలో అనుమతులు లేకుండా చేపడుతున్న భారీ భవనాలు**
**- ఏ సందు చూసినా ఇటువంటి అనుమతి లేని అక్రమ నిర్మాణాలే**

అయ్యప్ప సొసైటీలో ఎటువంటి అనుమతులు లేకుండా చేపడుతున్న భారీ బహుళ అంతస్తులపై చర్యలు తీసుకోకుండా. మీనమేషాలు లెక్కించడం విస్తుగొలుపుతుంది. రాష్ట్రంలోని అత్యున్నత అధికార కార్యాలయం నుంచి వస్తున్న ఒత్తిళ్ల కారణంగానే అయ్యప్ప సొసైటీ నిర్మాణాల పై హైడ్రా చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్వయంగా హైడ్రో కమిషనర్ అక్రమాలేనని తేల్చిన నిర్మాణాలపై సైతం చర్యలు తీసుకోకపోవడం అటు హైడ్రా, ఇటు జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విశ్వసనీయతను ప్రశ్నించే విధంగా మారిందని

## బిజెపి కార్యక్రమాలను విజయవంతం చేద్దాం.



**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 16**
బిజెపి నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయడానికి బూత్ స్థాయి నుండి జిల్లా, రాష్ట్రస్థాయి నాయకులు కష్టపడి పని చేయాలని జాడి బాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పశ్చిమ జోన్ బూత్ స్థాయి నాయకుల సమావేశంలో భాస సత్యనారాయణరావు తెలిపారు . సోమవారం ఎస్ ఆర్ ఆర్ కళాశాల నుండి కళాభారతివరకు నిర్వహించే ఐక్యథా ర్యాలీలో, మంగళవారం పశ్చిమ జోన్ ఆధ్వర్యంలో నిర్వహించే వందేమాతరం గీతాలాపన కార్యక్రమములోఅత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.
సమావేశంలో ఎన్నం ప్రకాష్ ,నరహరి లక్ష్మారెడ్డి, రెడ్డెద్ది శ్రీనివాస్, సుధాకర్ పటేల్, మామిడి రమేష్,రాగి సత్యనారాయణ,వాసు, కొండం వెంకటరెడ్డి, బోం గోనిపరుశరాములు, వంగళ రవి గోపాల్, బ్రహ్మం, న్యాత ప్రవీణ్, శీతాల రమేష్ చంద్ర, సంపత్, అశోక్ కుమార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## వృద్ధులకు వితంతువులకు దుప్పట్లు పంపిణీ

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని, నవంబర్ 16:**
వృద్ధులు, దివ్యాంగులు, వితంతు పెన్షన్ దారులకు కొండ ప్రేమలత రవీందర్ దంపతులు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆదివారం మంథని మండలం విలోచవరం గ్రామంలో కుండ రవీందర్ దంపతులు గ్రామంలోని నిరుపేదలకు సొంత ఖర్చులతో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సమాజంలో సాయం అందించడంలో భాగం కావడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విలోచవరం తాజా మాజీ సర్పంచ్ బండ రవి, మాజీ ఎంపీటీసీ లక్కాకుల స్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాగం మల్లేష్, మీసాల రవి, పుట్ట సంతోష్, కౌటం రాజు, దేవరకొండ మహేందర్, దేవరకొండ గోపాల్, దేవరకొండ ఓదెలు, చెరుకు తోట రవి, జునగరి సుమన్, కార్తీక్, నవీన్, బాపు, జాగేటి బానయ్య, బండారి సమ్మయ్య, కొండ శంకర్, ఎరుకల అభిరామ్, తిరుపతి, ప్రభాకర్, శంకర్, పుట్ట రాజయ్య, లక్కాకుల కిట్టయ్య, మినుముల సమ్మయ్య, దేవరకొండ రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలపై రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి లేదు

**- సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బీసీ కుల సంఘాల**
**- జేఏసీ కన్వీనర్ డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర**







**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 16**
బీసీ లకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే అవకాశంలో ఏ రాజకీయ పార్టీకి చిత్తశుద్ధి లేదని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ బిసి కుల సంఘాల జేఏసీ కన్వీనర్ డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు కు పార్లమెంట్ లో చర్చ జరిపి బిల్లు పెట్టి రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమాన్ని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ స్టాచ్యు, నుంచి ట్యాంక్ బండ్ అంబేద్కర్ స్టాచ్ వరకు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ జేఏసి నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ తెలంగాణ లో అన్ని రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్లు అమలు చేసే అంశం పై చర్చ లేవెదీయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లు సహకారం అయ్యేవరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమంలో మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్,వి.హనుమంత రావు,గణేశా చారి,తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర,బంగారు ఆంజనేయులు సగర,సంతోష్ సగర,గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర యువజన సంఘం అధ్యక్షులు ఎర్రంశెట్టి సీతారాం సగర,తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తులు రాజకీయంగా ఎదగాలి

**తెలుగు వెలుగు మెట్టు/చీఫ్ బ్యూరో, నవంబర్ 16**
గౌడ కులస్తులు రాజకీయంగా ఎదిగే విధంగా ప్రతి ఒక్క గోపా నాయకులు గౌడ్ లకు పెద్దన్న పాత్ర పోషించాలని గోపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం గోపా వరంగల్, హన్మకొండ జిల్లాల అధ్యక్షులు డా. బైరి లక్ష్మీనారాయణ గౌడ్, డా. చిర్ర రాజు గౌడ్ ల అధ్యక్షతన గోపా 23వ కార్తీకమాస వనభోజనాల కార్యక్రమం చిల్డ్రన్స్ పార్క్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.. జనగామ ఆర్డీవో జీ వి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. గౌడ కులస్తుల మూల పురుషుడు కౌండిన్య ముని కార్తీక పౌర్ణమి నాడు జన్మించడం కారణంగా ఈ మాసంలోనే గౌడ కులస్తుల ఆరాధ్య దేవుళ్ళు అయినా కంఠమహేశ్వరస్వామి,




సురమాంబ తల్లి ,రేణుక ఎల్లమ్మ తల్లికి పూజ కార్యక్రమాలు చేసి కార్తీకమాస వనభోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వచ్చిన విశిష్ట అతిది బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్ మాట్లాడుతూ..గౌడ కులస్తుల చైతన్యవంతమైనటువంటి జాతి అని, మన కులంలో పుట్టిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు డాక్టర్ తాళ్లపల్లి రవి గౌడ్, కార్పొరేటర్ పోశాల పద్మ గౌడ్, గోపా మాజీ అధ్యక్షులు బూర విద్యాసాగర్ గౌడ్, తాళ్లపల్లి జనార్దన్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదిగిరి గౌడ్, సీఐ రామకృష్ణ గౌడ్, మార్క విజయ్ గౌడ్, గోపా రాష్ట్ర నాయకులు ముంజ వెంకట్రాజ్యం గౌడ్, కోల రాజేష్ గౌడ్, గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ గౌడ్, గునిగంటి రమేష్ గౌడ్, పోషాల సురేందర్ గౌడ్, తాళ్లపెల్లి ప్రకాష్ గౌడ్ తదితరులు, గోపా సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మురికి కాలువల నిర్మాణం నిర్వహణ సరిగా లేక దోమల బెడదతో రోగాల బారిన పడుతున్న ప్రజలు

## 8వ వార్డులో చెత్తాచెదారం గడ్డితో నిండిపోయిన మురికి కాల్వ పరిశీలన -కొండమడుగు నర్సింహ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు



భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో అన్ని వార్డులలో మురికి కాలువల నిర్మాణం లేకపోవడం,నిర్వహణ కూడా సరిగా లేకపోవడంతో చెత్తాచెదారం పెరుకపోయి దోమల బెడదతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ తెలియజేశారు.ఆదివారం రోజున భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో సిపిఎం ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా వివిధ వార్డులలో ఉన్న ప్రజలను కలిసి వారి యొక్క సమస్యలను తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ వార్డులో మురికి కాలువ ఉన్న దానిని ఎప్పటికప్పుడు క్లీన్ చేయకపోవడం గడ్డిని తీసేయకపోవడంతో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి ప్రజలు పెద్ద ఎత్తున రోగాల బారిన బడి డెంగ్యూ లాంటి జ్వరాలకు గురవుతున్నారని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామాలలో మురికి కాలువలు,సిసి రోడ్లు,వీధిలైట్లు,ప్రజల తక్షణ మౌలిక సమస్యల పరిష్కారం కోసం తగిన నిధులు కేటాయించాలని,ప్రత్యేక క్యాంపెయిన్ ద్వారా గ్రామంలో ఎక్కడికక్కడ పేరుకపోయినా చెత్తను,గడ్డిని తొలగించాలని నర్సింహ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ డాక్టర్ బొల్లెపల్లి కుమార్,సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేష్,సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్,మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్,శాఖ కార్యదర్శి జనగామ ఏదునూరి వెంకటేష్,నాయకులు బొల్లెపల్లి స్వామి,గంగాదరి బాన్ ప్రకాష్,ప్రజలు పిట్టల ప్రమీల,పిట్టల కమలమ్మ,పిట్టల భాగ్యమ్మ,భోగ భావాన్ని,ఏదునూరి వసంత,భోగ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో విలేకరి పాత్ర ప్రశంసనీయం.



సమాజంలో విలేకరి పాత్ర ప్రశంసనీయమైనదని టిడిపి మండల కన్వీనర్ పోట్ల.గోవిందు అన్నారు.జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా మండలంలోని పత్రికా విలేకరులకు మండల కన్వీనర్ పోట్ల.గోవిందు ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కన్వీనర్ గోవిందు మాట్లాడుతూ,ప్రజల సమస్యలను,సామాజిక అంశాలను,ప్రభుత్వ విధానాలను ముందుగా ముందుగా ప్రజల ముందుకు తీసుకు వచ్చేది విలేకరులేనని ఆయన అన్నారు. సమాజం ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను వాస్తవ రూపంలో ప్రజల దృష్టికి తీసుకురావడంలో పాత్రికేయులు పోషిస్తున్న పాత్ర ప్రసంశనీయమన్నారు.పుల్లల చెరువు మండల అభివృద్ధి,ప్రజల సమస్యల పరిష్కారం,ప్రభుత్వం ప్రజల మధ్య వారధిగా పాత్రికేయులు పనిచేస్తున్న విధానాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.విపత్తుల సమయంలోనైనా,రాజకీయ పరిణామాల్లోనైనా తమ బాధ్యతను మరవకుండా నిజాయితీగా పనిచేసే పాత్రికేయుల కు సమాజం రుణపడి ఉంటుందన్నారు.సమాజ నిర్మాణంలో నాలుగో స్తంభంగా నిలిచే పత్రికారంగం మరింత బలోపేతం కావాలన్నారు.మండల పత్రికా విలేకరులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పత్రి కా విలేకరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కుంభం



బీబీనగర్ మండల పరిధిలోని నెమరగోముల గ్రామ వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలకూర జంగయ్య గౌడ్ సోదరుడు కీ.శే పాలకూర సత్తయ్య గౌడ్ కుమార్తె సంధ్య - బిక్షపతి గౌడ్ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ వివాహ వేడుకలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం బాల్ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మాజీ ఎంపీటీసీ పాండు,ధీరావత్ వాణి వీరు నాయక్,గూడూరు మహిపాల్ రెడ్డి,నాయకులు రామసాని నివాస్ రెడ్డి,సంకూరి మహేందర్,ఆముదాల పాండు గౌడ్,బండారి శశికాంత్ గౌడ్,పాలకూర సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 1966. 67 పూర్వ విద్యార్థుల సమ్మేళనం






1966 67 పూర్వ విద్యార్థుల సమ్మేళనం హుజూర్నగర్ పట్టణంలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాల నందు ఇప్పటికీ పాఠశాలలను వీడి 58 సంవత్సరాలు పూర్తి చేసుకోవటమైనది ఇట్టి సమ్మేళన%శీ% మూడోసారి జరుపుకోవడం జరిగినది ఇలాంటి మధురాను అనుభూతులను పాత జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని ఒకరికి ఒకరు తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఆప్యాయంగా పలకరించుకున్నారు ఇట్టి సమ్మేళనంలో పాల్గొన్నవారు బంగారయ్య ముషం పెంటయ్య గుండా శ్రీనివాస్ రెడ్డి లింగన బోయిన సత్యనారాయణ ఎన్ వి రాఘవరావు ఓటు లక్ష్మయ్య పోటు గోపాలరావు ఒక్క వంతుల మట్టపల్లి రావు ఆర్ సత్యనారాయణ పొనుగుపాటి వెంకటేశ్వర్లు రాము నేనిసత్యనారాయణ యుగం ధర శర్మ గజవెల్లి సత్యం ఐ సాంబులు ఏ వెంకటేశ్వర్లు కృష్ణారెడ్డి దేవమణి జంగమయ్య
ప్రభాకర్ రావు గారు హాజరైనారు తదితరులు పాల్గొన్నారు

# టైటల్::గుడివాడలో ఘనంగా జరిగిన శ్రీ వీరాంజనేయ స్వామి వారి పడిపూజ కార్యక్రమం



గుడివాడలోని బంటుమిల్లి రోడ్ లో వేంచేసి ఉన్నటువంటి శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఈరోజు హనుమాన్ భక్త బృందం వారి ఆధ్వర్యంలో శ్రీ వీరాంజనేయ స్వామి వారి పడిపూజ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. బంటుమిల్లి రోడ్డులో వేంచేసి ఉన్నటువంటి శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం నిర్మించి 270 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శ్రీ హనుమాన్ భక్త బృందం మరియు ఇతర దాతల సహకారంతో స్వామి వారి పడిపూజ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దాతలు నారాయణరావు దంపతులు,వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం ప్రధాన పూజారి విజయ్ మరియు హనుమాన్ భక్త బృందంసభ్యులు కూరాకుల నాగేశ్వరావు (బాబీ),కొల్లటి వీరబాబు, వంగురు ఆంజనేయులు, ఆకుల సుబ్రహ్మణ్యం, వేగే తరుణ్,దిమ్మిటి రాజేంద్ర వరప్రసాద్, రెడ్డి స్వామి, ఆవుల సురేష్ బాబు, కొల్లటి శివ, దిలీప్, సాయి మరియు ఇతర భక్తులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాపు వన సమారాధన కి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మద్దిపాటి.





ద్వారకతిరుమల లో శ్రీ కృష్ణదేవరాయ కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వన సమారాధన కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు .
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ ఒక చోట చేరి ఆప్యాయంగా మాట్లాడుతూ గడిపే ఆహ్లాదకరమైన కార్యక్రమాన్ని వన భోజనాలన్నారు. యాంత్రిక జీవన విధానం లో ఇలాంటివి చాలా ఉపయోగకరమన్నారు . అనంతరం ఎమ్మెల్యే దగ్గరుండి భోజనాలు వడ్డించారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ , జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ దొడ్డిగర్ల సువర్ణ రాజు , గ్రామ సర్పంచ్ కుంటం స్వర్ణలత ,
సీనియర్ నాయకులు మల్లిపెద్ది వెంకటేశ్వర రావు , మొగతడకల శ్రీనివాసరావు , ఇమ్మడి రత్నాజీ, మండల జనసేన పార్టీ అధ్యక్షులు దాకారపు నరసింహమూర్తి , బీజేపీ నాయకులు వాసు ,
మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ , మండల ఐ టి డి పి అధ్యక్షులు ఏపూరి కిషోర్ ,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు గువ్వల మావుళ్ళ, గ్రామబిజెపి పార్టీ అధ్యక్షులు మెట్టపల్లి మాణిక్యాలరావు ,గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు కోట అంజి బాబు, తరగళ్ళ శ్రీనువాసురావు, చిలుకూరి ఫణి,చిలుకూరి ధర్మారావు , గోరంట్ల చంద్రం , వీర మహిళ అరుణ ,పోతన వెంకటేశ్వర రావు , ఐటీడీపీ కార్యదర్శి చవటపల్లి కుమార్ రాజా, బోట్ల సాయి
కాపు సంఘం నాయకులు మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఆకుల సుబ్రహ్మణ్యం స్వామి మరియు కుటుంబసభ్యుల సమక్షంలో ఘనంగా జరిగిన ఆంజనేయస్వామి భజన కార్యక్రమం



గుడివాడ టౌన్ పరిధిలోని మేదరుబజారు రోడ్డులో ఈరోజు ఆకుల అంజయ్య స్వామి, ఆకుల సుబ్రహ్మణ్యం, సీతారావమ్మా, మమత వారి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో గురుస్వామి ఆంజనేయలు మరియు కూరాకుల నాగేశ్వరావు (బాబీ) స్వామి పర్యవేక్షణలో ఆంజనేయస్వామి భజన కార్యక్రమం ఘనంగా జరిగింది. గురుస్వామి ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి పుష్పహలంకరణ చేసి ఘనంగా పూజ చేశారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి మాలదారులు, భవాని మాలదారులు, సాంబశివ మాలదారులు, ఆంజనేయ స్వామి మాలదారులు అందరు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కన్నె స్వాములు అడపా భరత్, అడపా సాయి, అడపా బాలాజీ, అరుణ,వర్ధినేటి కపిరాజు, నాగేశ్వరి, వర్ధినేటి పవనకుమార్, అనిల్ కుమార్, మణికంఠ, రవి మరియు ఇతర కుటుంబసభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిశ్చితార్థం కార్యక్రమంలో పాల్గొన్న అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్ర గొల్ల రెడ్డెయ్య యాదవ్



రాయచోటి నియోజకవర్గం సుద్దవాండ్లపల్లె కు చెందిన ఈశ్వరయ్య కుమారుడు గిరీష్ నిశ్చితార్థం కు తిరుపతి యల్ బి దేవత పంక్షన్ హాల్ నందు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలియచేసిన అటవి శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్ర గొల్ల రెడ్డెయ్య యాదవ్ఈ కార్యక్రమంలో చిర్ల సుధాకర్ యాదవ్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పెన్షనర్ల బకాయిలు వెంటనే చెల్లించాలి.



**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 16**
బిజెపి సెల్ డిమాండ్ మార్చి 2024 నుండి ఉద్యోగ విరమణ చెందిన పెన్షనర్లకు వెంటనే వారికి సంబంధించిన బకాయిలు చెల్లించాలని బిజెపి విశ్రాంత ఉద్యోగ ఉపాధ్యాయ సెల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఆదివారం విలేకరుల సమావేశంలో సెల్ రాష్ట్ర కో చైర్మన్ నరహరి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోని ఏ రాష్ట్రం కూడా ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన పెన్షన్ బకాయిలను నిలుపుదల చేయలేదని, గొప్పలు చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం మార్చి 24 నుండి ఉద్యోగ విరమణ చెందిన వారికి రావలసిన బకాయిలు చెల్లించకపోవడం శోషనీయమని, 17వ తేదీన రే రా ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరాపార్క్ ముందు చేపట్టే ధర్నాకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.విలేకరుల సమావేశంలో సెల్ నాయకులు రాగి సత్యనారాయణ, కొండం వెంకటరెడ్డి, బొంగుని పరశురాములు, వెంకటేశం ఉన్నారు

## శ్రీ రాజన్న ఐస్ క్రీమ్ పార్లర్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు 24గంటలు అందుబాటులో ఉండడంతో పాటుగా ఐస్ క్రీమ్ ప్రియులకు రుచి, నాణ్యతతో కూడిన ఐస్ క్రీమ్ లను అందించాలనే సంకల్పంతో పట్టణంలోని శ్రీ బద్ది పోచమ్మ వీధిలోని పాత కూరగాయల మార్కెట్ కు వెళ్ళే దారిలో శ్రీ రాజన్న ఐస్ క్రీమ్ పార్లర్ ను నెలకొల్పారు. పట్టణానికి చెందిన నాగం మురళి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ పార్లర్ ను ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ పార్లర్ నిర్వాహకున్ని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.






## పరామర్శ

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ లో ఇటీవల మరణించిన గుర్రం దుర్గయ్య కుటుంబ సభ్యులను ఆదివారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోతు అనిల్,రవి తదితరులున్నారు.



## భీమేశ్వరాలయంలో భక్తుల రద్దీ

**– కోడె మొక్కులు చెల్లించి, స్వామివారిని దర్శించుకున్న భక్తులు**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి అనుబంధాలయమైన శ్రీ భీమేశ్వరాలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. భీమేశ్వరాలయంలో అభిషేకం, అన్నపూజ తదితర ఆర్జిత సేవలలో పాల్గొన్నారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కును చెల్లించుకున్నారు. కార్తీక మాసం సందర్భంగా భక్తులు ఉసిరి చెట్టు కింద దీపాలను వెలిగించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేపట్టారు.





## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని, నవంబర్ 16:**
1996 సంవత్సరానికి చెందిన 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఆదివారం మంథని పట్టణం ఎస్ఎల్బి గార్డెన్ లో యుపిఎస్ 1996 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు అత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని, పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు గంగాధర్, వీరయ్య, భూమయ్య, చందుపట్ల సుధాకర్ రెడ్డి, భాగవతల శంకర్, నారంభట్ల సుశీల, గట్టు సావిత్రి, అవధానుల అనిలా, అవధానుల సునీల, నిర్వహణ సభ్యులు కొంత వెంకన్న, పవిత్రం శ్రీనివాస్, ఎర్రబాటి సతీష్, మనోజ్ కాచే, గంధం అంజిబాబు, పోతరాజు శ్రీనివాస్, 1996 వ బ్యాచ్ విద్యను అభ్యసించిన విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్..బీజేపీలకు చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్ అమలు చేయాలే...

- న్యాయబద్ధమైన రిజర్వేషన్‌లు అమలుచేయాలన్నదే బీసీల ఆకాంక్ష
- కాకా కలేల్కర్ కమీషన్ తుంగలో తొక్కినట్లే మానీఫెస్టోను అవమానించిండ్లు
- మానీఫెస్టోతో అన్ని వర్గాలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- రిజర్వేషన్‌లు లేకుండా ఎన్నికలకు పోతే బీసీ సమాజం ఊరుకోదు
- పార్టీలు...కులాలకు అతీతంగా బీసీ హక్కుల కోసం పోరాటం చేయాలే
- రన్ ఫర్ జస్టిస్‌తో బీజేపీ..కాంగ్రెస్ ప్రభుత్వాలు కళ్లు తెరువాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని నవంబర్ 16**
రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, కేంద్రంలో ఉన్న బీజేపీలకు చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్‌లు అమలు చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ బీసీ జేఏసీ పిలుపు మేరకు నల్లవెల్లి శంకర్ ఆధ్వర్యంలో రామగిరి రాణిరుద్రమదేవి స్టేడియం నుంచి పన్నూర్ సెంటర్ వరకు చేపట్టిన రన్ ఫర్ జస్టిస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యా ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్‌లను బీసీ సమాజం కోరుకుంటుందని, న్యాయబద్ధమైన రిజర్వేషన్‌లు ఖచ్చితంగా అమలు చేయాలన్నదే బీసీల ఆకాంక్షఅని ఆయన అన్నారు. దేశంలో రాష్ట్రంలో సింహాబాగం పాలించిన పాలకులు బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అర్థం చేసుకుని పాలించలేదన్నారు. ఇప్పటికి రిజర్వేషన్‌లు అడుగుతున్నారంటే పాలకులు అవమానపడాలని ఆయన అన్నారు. కులవృత్తులను ఆధారంగా పనిచేసి రక్తాన్ని ధారపోసి కట్టిన టాక్సీలతో ప్రభుత్వాలను నడిపిస్తున్న పాలకులకు అవగాహనలేదని, కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న పాలకులు కళ్లు తెరువాలని ఆయన అన్నారు. రాజ్యాంగం రాసిన అంబేద్కర్ గురించి చెప్పే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు, రాజ్యాంగం చేతిలో పట్టుకుని తిరిగే నాయకులకు రాజ్యంగం అర్థం అయితే వెంటనే రిజర్వేషన్‌లు అమలు చేయాలని ఆయన హితవు పలికారు. అంటరానితనం, వివక్ష, ఆకలితో ఈ సమాజం ఉండకుండా పైకి తీసుకెళ్లే బాధ్యతను తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మానీఫెస్టోలో అనేక అంశాలను పెట్టిందని, బీసీలకు ఉద్యోగ, రాజకీయ, విద్యా పరంగా రిజర్వేషన్‌లతో పాటు వృత్తి పరంగా రిజర్వేషన్‌లు కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఆ అంశాలను విస్మరించిందన్నారు. ఆనాడు కాకా కలేల్కర్ కమీషన్‌ను తుంగలో తొక్కినట్లు ఈనాడు తన మానీఫెస్టోను అవమానపర్చుకుంటుందని ఎద్దేవా చేశారు. చట్టపరంగా ఏ విధంగా రిజర్వేషన్‌లు తీసుకోవాలే ఆలోచించకుండా ఈ సమాజంలో అరచేతిలో ప్రపంచాన్ని చూసే అవకాశం ఉందని తెలిసినా భయం లేకుండాపోయిందన్నారు. రిజర్వేషన్‌లు లేకుండా ఎన్నికలకు వెళ్లే బీసీ సమాజంఅగ్నిగుండంలో వేస్తుందనే విషయాన్ని పాలకులు గుర్తించాలన్నారు. ఆనాడు మానీఫెస్టోతో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, ఈనాడు రాజకీయ రిజర్వేషన్‌లే కాకుండా విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్‌లు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ , కార్పోరేషన్‌లలో ఎంబీసీ కమీషన్ వేస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పటి వరకు చిత్తశుద్ధితో పనిచేయలేదని విమర్శించారు. బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన రన్‌ఫర్ జస్టిస్ కాంగ్రెస్ బీజేపీ ప్రభుత్వాలకు కళ్లు తెరిపిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీ హక్కుల కోసం కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని, బీజేపీ, కాంగ్రెస్‌లో ఉన్న బీసీలు సైతం ఈ కార్యక్రమానికి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సంఘం, ఏ పార్టీలో ఉన్నా బీసీ జేఏసీతో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## స్వర్ణ నిధి డిపాజిట్లు చేయండి అత్యధిక వడ్డీని పొందండి

**– డిసిసిబి బ్యాంకు మేనేజర్ రవీందర్**

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 16**
స్వర్ణ నిధి డిపాజిట్లు డిపాజిట్లు చేయండి అత్యధిక వడ్డీ రాయితీ పొందండి అని డిసిసిబి బ్యాంక్ మేనేజర్ రవీందర్ బ్యాంకు ఖాతాదారులకు పిలుపునిచ్చారు ఈ డిపాజిట్ 444 రోజులకు గాను 500 నుండి పదివేల వరకు డిపాజిట్లు చేసి అత్యధిక వడ్డీ రాయితీలను పొందే అవకాశం ఉందన్నారు బ్యాంకు ద్వారా ఆర్డి రికరింగ్ డిపాజిట్ ద్వారా స్కీం లో చేరాలన్నారు 20 436 పి ఎం ఎస్ ఎస్ వై పి పీఎం జేజే వై స్కీం ల ద్వారా రెండు లక్షల వరకు ఇన్సూరెన్స్ ఉందని ఖాతా



ద్వారా డిపాజిట్ నవంబర్ 31 వరకు చివరి అవకాశం ఉందన్నారు మరియు బ్యాంకు ద్వారా వ్యవసాయ వ్యవసాయయేతర చిన్న తరహా రుణాలు గృహ రుణాలు ఎస్హెచ్ లోన్స్ పీఎం ఈజీజీ బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు బ్యాంకు ద్వారా యూపీఐ ఫోన్ పే గూగుల్ పే ఆర్ టి జి ఎస్ వసతులు ఉన్నాయన్నారు ఈ అవకాశాలు బ్యాంకు ఖాతాదారులు కొత్తగా డిపాజిట్ చేసే వినియోగదారులు వినియోగించుకోవాలన్నారు పూర్తి వివరాల కోసం బ్యాంకు సిబ్బందిని సంప్రదించాలన్నారు అలాగే బంగారంపై ఒక గ్రాముకు 7400 రుణం ఇస్తామని తెలిపారు ఈనెల 18న ఉప్పులింగాపూర్ లో స్వర్ణ నిధి డిపాజిట్ల అవగాహన జరుగుతుందన్నారు ఈ కార్యక్రమానికి ఖాతాదారులు కొత్తగా డిపాజిట్లు చేయదలచుకున్న ప్రతి ఒక్కరు పాల్గొనాలని డిసిసిబి మేనేజర్ రవీందర్ కోరారు

## అత్తింటి వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య

**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం పెద్దారెడ్డిపేట్ లో అత్తింటి వేదింపులు భరించలేక ఓ వివాహిత ఇంట్లో ఉరి వేసుకుని సూసైడ్ చేసుకున్న సంఘటన పుల్కల్ పోలిస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. ఏఎస్ఐ వెంకటేశం తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలంలోని బిజిలిపూర్ గ్రామా నికి చెందిన లక్ష్మి (26) ని 20 నెలల క్రితం పుల్కల్ మండలంలోని పెద్దారెడ్డిపేట గ్రామానికి చెందిన పట్నం ప్రవీణ్ తో వివాహం చేశారు. వివాహ సమయంలో రూ. 9 లక్షల నగదు, బంగారం, ఇతర సామాగ్రి వర కట్నంగా అందజేశారు. వీరి కాపురం 4 నెలల పాటు సాఫీగా సాగింది. ఆ తర్వాత నుండి అదన పు కట్నం



తీసుకురావలని, భర్తతో పాటు అత్తమామలు లక్ష్మిని శారీర కంగా, మానసీకంగా వేదిండం మొదలు పెట్టారు. నాలుగు నెలలపా టు సర్దుకు పోయిన వారిలో ఏలాంటి మార్పు రాలేదు. వేధింపులు తీ వ్రం కావడంతో తల్లిదండ్రులకు ఫోన్ చేసి ఇక్కడి నుండి తీసుకువేళ్ళా లని చెప్పడంతో తల్లి అంబమ్మ వచ్చి పుట్టింటికి తీసుకువెళ్ళింది. 3నె లల తర్వాత భర్త ప్రవీణ్ గ్రామ పెద్దల సమక్షంలో ఇప్పటి నుంచి బాగ చూసుకుంటానని చెప్పి కాపురానికి తీసుకువచ్చాడు. నెల వరకు సంసారం బాగానే కొనసాగింది. మళ్ళీ శనివారం భర్త, అత్తమామలు ముగ్గురు కలిసి శారీ రకంగా వేదించి చిత్రహింసలకు గురి చేయ దంతో మనస్థపానికి గురై ఇంట్లోనే గదిలో దూలానికి ఉరి వేసుకుంది. ఇది గమనించి న భర్త ప్రవీణ్ స్థానికుల సహాయంతో సంగా రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరిక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి 10 నెలల పాప ఉంది. మృతురాలి తల్లి అంబమ్మ పిర్యాదు మేరకు కేసు న మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పుల్కల్ ఏఎస్సై వెంకటేశం తెలిపారు.

## ప్రతిభ కనబరిచిన విశ్వనాథ్ చెస్ అకాడమీ విద్యార్థి .

**తెలుగు వెలుగు నవంబర్ 16**
కొమురం భీం జిల్లా అసిఫాబాద్ లో 15న అర్జున చారిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాసవి భవన్ లో జరిగిన 33 వ వార్షిక తాటిపల్లి గోపాలకృష్ణ రాష్ట్రస్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్ లో విశ్వనాథ్ చెస్ అకాడమీకి చెందిన విద్యార్థి చిట్టుమల్ల కశ్యప్ ఓపెన్ విభాగంలో ఆరు రౌండ్లకు గాను ఆరు రౌండ్లు సీనియర్ క్రీడాకారులపై సైతం విజయం సాధించి మొదటి స్థానం కైవసం చేసుకున్నాడని అకాడమీ డైరెక్టర్ అంతగిరి విశ్వనాథ్ ప్రసాద్ అభినందనలు తెలియజేశారు.



స్విస్ లీగ్ పద్ధతిలో జరిగిన ఈ చెస్ పోటీల్లో పలు జిల్లాల నుండి సీనియర్ రేటెడ్ క్రీడాకారులతో కలిపి మొత్తంగా 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు అని తెలియజేశారు.

ఈ సందర్భంగా కషప్ ని జిల్లా సమాఖ్య బాధ్యులు అంతగిరి రాజేంద్రప్రసాద్, సీనియర్ కోచ్ కొప్పర్తి శివయ్య , తల్లిదండ్రులు మారుతి సంధ్య తోపాటుగా చెస్ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.



## సిఐటియు నాలుగో మహాసభలను విజయవంతం చేయాలి

**– జిల్లా సిఐటియు అనుబంధ మధ్యాహ్న భోజన యూనియన్ పిలుపు**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
నేడు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో తలపెట్టిన రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం యూనియన్ సిఐటియు నాలుగో మహాసభలు విజయవంతం చేయాలని మహాసభల పోస్టర్ ను ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సిఐటియు అనుబంధ మధ్యాహ్న భోజన కార్మికులు ఆవిష్కరించారు. ఈ ఈ సందర్భంగా వారు రాష్ట్ర మహాసభను జిల్లాలోని అన్ని గ్రామాలలో పనిచేస్తున్నటువంటి మధ్యాహ్న భోజన కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు అనుబంధ మధ్యాహ్న భోజన యూనియన్ జిల్లా కార్యదర్శి గురిజాల శ్రీధర్, మధ్యాహ్న భోజన కార్మికులు గొట్టే బాలమణి, మ్యకల కవిత, వసంత, లక్ష్మి, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ లో షార్ట్ ఫిలిం ప్రారంభించిన సొల్లు అజయ్ వర్మ.



**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 16**
తిమ్మాపూర్ గ్రామంలో ఆదివారం రోజున తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ నా పెద్ద కొడుకు చాలా మంచోడు షార్ట్ ఫిలిం అనే షార్ట్ ఫిలిం ను క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా అజయ్ వర్మ మాట్లాడుతూ ఒక మంచి సందేశతాత్మక సినిమాను ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో దర్శకులు అక్కెన భాస్కర్ ఈ షార్ట్ ఫిలింకు శ్రీకారం చుట్టడం సంతోషకరమన్నారు. ఈ సినిమాలో బంధాలను తల్లిదండ్రులు , కొడుకు కోడలు మధ్య అనురాగాలు ఆప్యాయతలను, బాధ్యతలను తెలియజేసే విధంగా షార్ట్ ఫిలిం ఉంటుందని చిత్ర దర్శకుడు ఈ సందర్భంగా తెలియజేశారు. తెలియజేశారు. ఈ సినిమాలో నటీనటులు అలేఖ్య , రాధా కిషన్ తెలంగాణ లక్ష్మి పెద్ద , సర్వర్ బై తిరుపతి, సమరసింహారెడ్డి నందు తదితరులు నటిస్తున్నారు

## సీనియర్ జర్నలిస్టు మృతి పట్ల సంతాపం వ్యక్తం



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట, నవంబర్ 16,**




జమ్మికుంట పట్టణంలో గత 30 ఏండ్లుగా జర్నలిస్టు వృత్తిలో తనకంటూ ఒక ముద్ర వేసుకొని ప్రజలతో మమేకమై ఎన్నో ప్రజా సమస్యల ను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సీనియర్ జర్నలిస్టు ఓరుగంటి శ్రీనివాస్ రావు ఇటీవల వృత్తి చెందిన విషయం విధితమే... ఆయన మృతి విషయాన్ని తెలుసుకొని తోటి జర్నలిస్టులు దొగ్గల ప్రకాష్, మారపల్లి రాజేష్, బిట్ల కిషోర్ కుమార్ లు ఆదివారం వాళ్ల కుటుంబ సభ్యులను కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆత్మస్థైర్యంతో ఉండాలని ఆ భగవంతుడు మీకు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పత్రిక రంగంలో సమాజ సేవ చేసేందుకు వృత్తిగా ఎంచుకున్న ఓరుగంటి శ్రీనివాస్ రావు ఎన్నో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి ప్రజల మనసులో మన్ననలు పొందాడని. ఆయన ప్రజా సమస్య పరిష్కారంలో చూపిన తెగువ ఎందరికో ఆదర్శనీయమని అన్నారు. ఆయన మృతి పత్రిక రంగానికే తీరని లోటని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులపరంగా తాము ఆ కుటుంబానికి అండగా ఉంటామని మృతుడి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. పత్రిక రంగంలో ఉన్నప్పుడు ఎంతో మందికి చేయూతను అందించిన ఓరుగంటి శ్రీనివాస్ రావు మృతి తీరని లోటని ఆయన సేవలను గుర్తు చేసుకొని సంతాపం వ్యక్తం చేశారు.

## బస్వాపూర్ శ్రీ మల్లికార్జున భ్రమరాంబ దేవాలయంలో



- సోమవారం నుండి అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 16**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం బస్వా పూర్ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ నాలుగో సోమవారం ఉదయం నుండి అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం వివిధ రకాల పూజా కార్యక్రమంలో మధ్యాహ్నం 12 గంటలకు నుండి అన్న ప్రసాదం కార్యక్రమం జరుగును ఇట్టి అన్న ప్రసాదం కార్యక్రమం వెల్దుర్తి గ్రామం వాసుడు లాండరి మల్లేష్ బెజ్గం రాజేష్ గుప్తా గురు స్వామి,
రమేష్ చందర్ గుప్త కోమటిశెట్టి కృష్ణమూర్తి సురేష్ గుప్తా వెల్దుర్తి నివాసులు అన్న ప్రసాదం కార్యక్రమం చేపడుతున్నారు కావున భక్తులు అధిక సంఖ్యలోమెదక్ జిల్లా వెల్దుర్తి మండలం బస్వా పూర్ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున దేవాలయం వద్ద కార్తీక నాలుగో సోమవారం ఉదయం నుండి అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం మరియు వివిధ రకాల పూజా కార్యక్రమంలో మధ్యాహ్నం 12 గంటలకు నుండి అన్న ప్రసాదం కార్యక్రమం జరుగును ఇట్టి అన్న ప్రసాదం కార్యక్రమం వెల్దుర్తి గ్రామం వాసుడు లాండరి మల్లేష్ బెజ్గం రాజేష్ గుప్తా గురు స్వామి, రమేష్ చందర్ గుప్త కోమటిశెట్టి కృష్ణమూర్తి సురేష్ గుప్తా వెల్దుర్తి నివాసులు అన్న ప్రసాదం కార్యక్రమం చేపడుతున్నారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని స్వామివారి కృపకు ప్రాతులు కాగలరు పాల్గొనాలని స్వామివారి కృపకు ప్రాతులు కాగలర అని తెలియజేసిన అయ్యప్ప స్వాములు

## సీనియర్ నేత నర్సింహారెడ్డి మరణం పార్టీకి తీరని లోటు



- పార్టీకి ఆయన సేవలు మరువలేనివి
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**తెలుగు వెలుగు, అందోలు ప్రతినిధి:**
అందోలు నియోజకవర్గంలోని అల్లాదుర్గం మండలం చిల్వర్ గ్రామంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముక్కెర నర్సింహ రెడ్డి ఆదివారం మరణించిన విషయం తెలుసుకున్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వారి స్వగ్రామానికి చేరుకొని నరసింహారెడ్డి మృతదేహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని మంత్రి దామోదర రాజనర్సింహ తెలియజేశారు. నరసింహారెడ్డి లేని లోటు పార్టీకి తీరనిదని ఆయన అన్నారు.

## నేడే జమ్మికుంట విశ్వేశ్వర ఆలయంలో లక్ష దీపోత్సవం

**తెలుగు వెలుగు ప్రతినిధి ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 1**




కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని బొమ్మల గుడిలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం (బొమ్మల గుడి) లో లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని హిందు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ కన్వీనర్ బస్సు శివకుమార్ తెలిపారు. ఆదివారం కన్వీనర్ , నాయకులు దేవాలయాన్ని సందర్శించి, ఏర్పాట్లు పరిశీలించారు. దీపోత్సవ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇక్కడ బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు కోలకాని రాజు, ఆకుల రాజేందర్, ముష్కి వీరరాజు, రవికుమార్, గందె రఘు, రవీందర్ రెడ్డి, యాంసాని సురేష్, కొండ్ల పాపయ్య, గణేష్, శ్రీనివాస్ తిరుపతి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అందోలులో మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటన..

**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**





సంగారెడ్డి జిల్లా అందోలు నియోజకవర్గంలో ఆదివారం పలు మండలాల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటించి పలు కార్యక్రమలలో పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలోని అల్లాదుర్గ్ మండలం చిల్వర్ గ్రామంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముక్కెర నర్సింహ్మారెడ్డి మరణించిన వార్త తెలుసుకొని అక్కడికి వెళ్లి ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన మంత్రి దామోదర రాజ నర్సింహ టేక్మాల్ మండలం కాదులూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేల్పుగొండ విట్టల్ గౌడ్ కుమారుడు వెంకటేష్ గౌడ్ దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపురానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొలిటికల్ రెస్యూమ్ ను టీపీసీసీ, ఏఐసీసీ దృష్టికి తీసుకెళ్లండి

-న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్

**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**



హైదరాబాద్ బషీర్ భాగ్ లోని టిజిఐఐసి కార్యాలయంలో టిజిఐఐసి చైర్ పర్సన్ తూర్పు నిర్మల జయప్రకాష్ రెడ్డిని న్యాయవాది కోవూరి సత్యనారాయణగౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి తన పొలిటికల్ రెస్యూమ్ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసేందుకు, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు సమయాన్ని కేటాయించి ప్రజల్లో ఉండడం ఎంతో ఆనందదాయకంగా ఉందని, ఈ అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు జగ్గారెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం అధికారికంగా అవకాశం కల్పిస్తారని తూర్పు జయప్రకాశ్ రెడ్డి ద్వారా టీపీసీసీ ప్రెసిడెంట్, ఏఐసిసి ప్రెసిడెంట్ దృష్టికి పొలిటికల్ రెస్యూమ్ ను తీసుకెళ్లామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టీఎన్జీవోల సంఘం నాయకులు మంత్రి శ్రీ పోన్నం ప్రభాకర్ తో మర్యాదపూర్వకంగా కలియిక.



**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 16**
హుస్నాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమం , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడిన సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది.
ఈ పవిత్ర కార్యక్రమానికి మంత్రి ప్రత్యేక ఆహ్వానం మేరకు టీఎన్జీవోల సంఘం ప్రతినిధుల బృందం హాజరై, మంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందజేశారు. మంత్రి పై సత్యనారాయణ స్వామి వారి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని సంఘం తరఫున ఆకాంక్షించారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించినందుకు మంత్రి కి టీఎన్జీవోల సంఘం హర్షపూర్వక శుభాకాంక్షలు , అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంగేం లక్షణ్ రావు, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహ స్వామి, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాయకులు భగవాన్ రెడ్డి, పవన్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆదివాసి జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా కుతాడి శ్రీనివాస్ నూతన నియామకమ్

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 16**



తెలంగాణ ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు సమక్షంలో తెలంగాణ జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా కండువా కప్పి తెలంగాణ ఆదివాసి జాగృతి (ST) కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా నియమించడం జరిగింది. కుతాటి శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక తెలంగాణ లక్ష్యంగా పోరాడుతున్న కవిత బాటలో నడుస్తామని , నన్ను నియమించినందుకు జాగృతి అధీ నేత్రి కవిత , ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు , జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్.రూప్సింగ్ , జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ , సహకరించిన తోటి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్యవైశ్య మిత్ర మండలి వనభోజనాల్లో ప్రభుత్వ విప్





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్య వైశ్య మిత్ర మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక మాస వన భోజనాలల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం పాల్గొన్నారు. అనంతరం ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ప్రభుత్వ విప్ కు ఆలయ అర్చకులు వేదో ఆశీర్వచనం అందించారు. స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతున్ని వేడుకున్నారు.

## రాజన్న అన్నదాన ట్రస్ట్ కు లక్ష విరాళం

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన అండెం పరమేశ్వర్ రెడ్డి తన తండ్రి అండెం శంకర్ రెడ్డి జ్ఞాపకార్థం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అన్నదాన ట్రస్ట్ కు ఆదివారం లక్ష విరాళాన్ని ఆలయ పర్యవేక్షకులు సంజీవరావుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ తాత్కాలిక ఉద్యోగి బాసాని అజయ్ ఉన్నారు.


## లంకా వారి వివాహం కి హాజరు అయ్యి నూతన వధువరులను ఆశీర్వదించిన అశ్వరావుపేట నియోజకవర్గం బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం

**అశ్వారావుపేట నవంబర్ 16 తెలుగు వెలుగు,**
అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం ధురధపాడు గ్రామం లో లంకా రమేష్ -సునీత దంపతుల కుమారుడు లంకా అజయ్- పూర్ణిమ ల వివాహం కి హాజరు అయ్యి నూతన వధువరులను ఆశీర్వధించి వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన అశ్వరావుపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం .ఈ కార్యక్రమం లో గంధం శ్రీనివాసరావు,లంకా వినోద్ కుమార్,నవునూరి భవీన్ కుమార్,లంకా సోధరులు పాల్గొన్నారు.

# డిడి కొట్టు.. మట్టిని పట్టు

**ఏజెన్సీలో కొత్త చట్టాలు**
**నర్సరీలకు ఫుల్ జోష్లో మట్టి అమ్మకాలు**
**తహసిల్దార్ పర్యవేక్షణలో మట్టి కోసం డీడీలు**
**విలువైన ఎర్రమట్టిని దోచేస్తున్న వైనం**
**కొత్త చట్టాలు అమలు చేసిన బహిరంగంగా ప్రలోభించని అశ్వరావుపేట తాసిల్దార్**

**కొత్తగూడెం నవంబర్ 16 తెలుగు వెలుగు,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఏజెన్సీ నూతన చట్టాలను అమలులోకి తీసుకొచ్చిన విధానాన్ని సపూర్వంగా అశ్వరావుపేట మండల కేంద్రంలో నీ తాసిల్దార్ అమలు చేసిన విధానాన్ని సగర్వంగా వివరించారు,
అశ్వరావుపేట మండలం లో ఏజెన్సీ ప్రాంతమైన కేసప్ప గూడెం సరిహద్దు ప్రాంతాల్లో నుంచి నారవారిగూడెం, అల్లిగూడెం గ్రామ పరిసర ప్రాంత ంలో నర్సరీలకు మట్టి నీ సెలవు దినాల్లో భారీ యంత్రాలతోటి మట్టిని రవాణా చేస్తున్న అనుచరులకు అశ్వరావుపేట తాసిల్దార్ డిడి రూపంలో రుసుమున వసూలు చేసి యద స్వేచ్ఛగా మట్టిని తరలించడానికి అనుమతులు ఇచ్చిన సంఘటనలు



ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి,
ఇదే పరిగణంపై మండలంలోని ఏజెన్సీ ప్రాంత వాసులు ఏజెన్సీ చట్టాలకు తోట్లు పొడుస్తున్నారు అన్న విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి,
అదే క్రమంలో ఆదివాసీ నాయకులు సైతం వింత ప్రవర్తన పై ఆగ్రహం తో ఉరూ తిరుగుతున్నారు,
మరోవైపు మాత్రం తాసిల్దార్ జిల్లాస్థాయి ఉన్నతాధికారులు అనుమతులు ఇచ్చారంటూ చెప్పుకోస్తుంటా ఉండటం వింత పోకడకు దారితీస్తుంది,
సామాన్యుడి జీవించే ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తూ ఇష్టాను రీతిలో వ్యవహరిస్తే ఊరుకునేది లేదని ఏజెన్సీ ప్రాంత వాసులు ఓవైపు మండిపాటుకు గురవుతున్నారు,
ఏదేమనప్పుడికి సామాన్య ప్రజనికి మండల ప్రజలకు నూతన ఏజెన్సీ చట్టంపై తాసిల్దార్ బహిరంగ ప్రదర్శన ఇవ్వకపోవడం బాధాకరమని దర్శనం వ్యక్తం చేస్తున్నారు,
ఏజెన్సీలో ఇప్పటికే పూర్తి స్థాయిలో నష్టపోతున్న ఆదివాసీలకు, గిరిజనులకు తీవ్ర నష్ట పరిణామాలు జరుగుతున్నాయని ఓవైపు రాష్ట్ర వ్యాప్తంగా గగ్గోలు పెడుతున్నప్పటికీ అధికార యంత్రాంగం మాత్రం ఇష్టాను రీతిలో ఏజెన్సీ చట్టాలనే మార్చేస్తూ వ్యవహరిస్తున్న తీరుపై పలువురు విమర్శలు వర్షం కురిపిస్తున్నారు,
నిజంగా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు డిడి రూపంలో చెల్లించుకుని ఏజెన్సీ పరిధిలో ఏజెన్సీ చట్టాలను అణగదుకుతున్నారా అన్న అనుమానాలు అనహ్యంగానే ఉన్నాయి,

### తాసిల్దార్ వివరణ

అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు అన్న విషయంపై అశ్వరావుపేట తహసిల్దార్ వివరణ కోసం చరవాణి ద్వారా ప్రయత్నం చేయగా జిల్లా స్థాయి ఉన్నత అధికారులు డిడి రూపంలో చెల్లించి మట్టిని తరలించుకోవచ్చు అని చెప్పడంతో డీడీ రూపంలో నగదును వసూలు చేసి అనుమతులు ఇచ్చామంటూ చెప్పుకొస్తున్నారు.

### ఆదివాసీలు ఫైర్

ఏజెన్సీలో ఏజెన్సీ చుట్టాలను తుంగలో తొక్కుతున్న అధికార యంత్రాంగం ఏజెన్సీ ప్రాంతం లో గిరిజనేతలకు సహాయ సహకారాలు అందించడం సమన్యాసం కాదని పూర్తి స్థాయిలో పరిశీలన ప్రారంభిస్తామని ఆగ్రహానికి గురయ్యారు.

# వనసమరాధనలో భారీగా నాయక పోడు ప్రజలు

**ఆటపాటలతో అలరించిన ఆడపడుచులు**
**పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో కార్యక్రమం విజయవంతం**
**జాతిలో ఐక్యత కొరకే వనసవరాధనలో అవగాహన సదస్సు**
**మూడు వేలకు పైగా హాజరైన నాయక పోడు ప్రజలు**

**దమ్మపేట నవంబర్ 16 తెలుగు వెలుగు,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లో నాయక పోడు సంఘం, అశ్వారావుపేట నియోజకవర్గస్థాయి లో గోపాలపురం గ్రామంలో భక్త ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో ఉన్న పామ్ ఆయిల్ తోటలో, కార్తీక మాస వన సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు,
ఊహించిన పరిణామం కంటే అనూహ్యంగా వేలాదిమంది నాయకపోడు సంఘ ప్రజలు భారీ నమోహనాలు కేంద్రీకృత్రం పోవటం పట్ల ఊహించలేని సందీప్తంగానే



కార్యాచరణ నిర్వహణ జరిగింది
అట్టడుగు వర్గంలో ఉన్న నాయక పోడు జాతిని అభివృద్ధి బాటలో పునాదులు కల్పించాలన్న లక్ష్యంతోటి, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నాయక పోడు కుల పెద్దలు వన సమారాధన కార్యక్రమన్ని కులదైవం పెద్దమ్మ తల్లి సమక్షంలో , కోలాటం, నృత్య ప్రదర్శనలు , అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు,
కార్తీక మాసం సమయంలో నాయక పోడు సంఘం తరఫున వన సమరాదన ప్రఖ్యాలను ముఖ్య ఉద్దేశంగా ఐక్యమత్య ప్రేరేపనకు లక్ష్యసాధన దిశలో ముందస్తు అడుగులు వేయాలన్న ఉద్దేశంతోనే నాయక పోడు జాతి కుల సంఘం నాయకులు వన సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు,



ఈ సందర్భంగా నాయకపోడు కుల పెద్దలు మీడియాతో మాట్లాడుతూ
జాతిని ఐక్యతతో ప్రేరేపించడం కోసమే వనసమరాధన కార్యక్రమాన్ని గోపాలపురం గ్రామంలో ఏర్పాటు చేశామని తెలిపారు,
అదేవిధంగా నాయక పోడు తెగ ఉత్సాహంగా భారీ ఎత్తున తరలివచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు,
ప్రతి ఏడాది వన సమారాధన నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరారు,
ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా నాయకపోడు సంఘం కుల పెద్దలు, నాయకులు, మహిళలు భారీగా హాజరయ్యారు.

# దమ్మపేట సెట్రల్ లైటింగ్ అంతా డొల్లె

**అధికారుల పర్యవేక్షణ నిల్...**
**ఆదివారం లైటింగ్ పనులు షురూ..**
**వాహనాల వేగానికి కూలిపోతున్న స్తంభాలు**
**డివైడర్ పేరుతో మట్టిని దోసేస్తున్న నిర్వహకం**
**సంవత్సరాలు గడుస్తున్న జరగని దమ్మపేట డివైడర్,సెంటర్ లైటింగ్**

**కొత్తగూడెం నవంబర్ 16 తెలుగు వెలుగు,**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టణాలను పల్లెలను అభివృద్ధి ద్యాయంగా పక్కా ప్రణాళికతో గత ప్రభుత్వంలోనే ప్రత్యేక నిధులు కేటాయించి కేవలం కృషితత్వానికి నిర్వీర్యం చేస్తున్న సెంటర్ లైటింగ్ పనులు ప్రారంభించి ఏడాదులే గడుస్తున్నప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న తీరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలో దమ్మపేట జయలక్ష్మి సినిమా హాలు నుంచి మందలపల్లి ఎక్స్ రోడ్డు వరకు నిర్మిస్తున్న సెంటర్ లైటింగ్ మరియు డివైడర్ పనులలో అనేక అవకతవకలు జరుగుతూ



ఉండటం, కాంట్రాక్టర్ కాలయాపన చేస్తుండటం, అనేక సమస్యల నిలయానికి దమ్మపేట సెంటర్ లైటింగ్ పనులు కొలువుగా మారయి,
మండల కేంద్రంలోని యువకులంతా మమేకమై నాసిరకంగా నిర్మిస్తున్న డివైడర్ను ఏకంగా నిలుపుదల చేసి బహిరంగంగా రోడ్డుపైన ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించిన తరుణంలో, సంబంధిత అధికార వ్యవస్థ, విధి నిర్వహణ వ్యవస్థ, సర్ది చెప్పడంతో కొంత స్థానిక యువతకు ప్రోత్సప్పలంగానే మారిందని భావించే తరుణంలోని, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఏర్పరచవలసిన సెంటర్ లైటింగ్ స్తంభాలను నిర్ణిత కంటే పరిణితి లక్షణాలతో ఏర్పర్చిన సెంటర్ లైటింగ్ స్తంభాలు ప్రధాన సెంటర్ వద్ద ఏకంగా ఒక వాహనం తగలటంతో కుప్పకూలి నెలరారింది,
అదే విషయంపై స్థానిక అధికార ప్రజాప్రతినిధులపై, అధికార యంత్రాంగం పై ప్రతిపక్ష నాయకులు అనేకసార్లు హెచ్చరించినప్పటికీ చెవిటి వాడి ముందు శంఖం ఊదిన మాదిరిగానే ప్రవర్తిస్తా ఉండటం మండల ప్రజల్లో ఉద్రిక్తతను ప్రేరేపిస్తున్నారనే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి,
అధికార యంత్రాగ పరిరక్షణ లేని సమయంలో సెలవు దినాల్లో కూడా అభివృద్ధి పనులు నిర్వర్తిస్తా ఉండటం పలువురికి ఆశ్చర్యాన్ని ఇస్తుంది,
దుమ్ము ధూళితో ఇబ్బంది పడుతున్నాం పనులు పూర్తిగా పూర్తి చేయండి మహాప్రభు అంటూ మండల ప్రజలు వేడుకుంటా ఉంటే సందులో సడే మియా అన్న తరహాలో డివైడర్ లో మొక్కల కోసం నిర్మించనున్న మట్టిని సైతం అమ్ముకుంటూ కొందరు సొమ్ము చేసుకుంటున్న సందర్భాలు కూడా మండలంలో లేకపోలేదు,
దమ్మపేట మండలంలో నిర్మిస్తున్న సెంటర్ లైటింగ్ మరియు డివైటల్ పనులలో జిల్లా స్థాయి ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టితో చొరవ తీసుకొని ఎలాంటి అవకతవకలు జరిగే పరిణామాలు లేకుండా పర్యవేక్షణ చేస్తూ వేగవంతంగా పనులు పూర్తి చేసి అభివృద్ధి పురావతం చేయాలని మండల వాసులు కోరుతున్నారు,

## కన్నుల పండుగగా కార్తీక దీపోత్సవం పూజలో పాల్గొన్న ఎం ఏల్ సి నవీనరెడ్డి

**తెలుగు వెలుగు, నవంబర్ 16/ షాద్ నగర్**
ఫరూక్ నగర్ మండలం హాజిపల్లి రోడ్ లో శనివారం రాత్రి కార్తీక మాస దీపోత్సవం నిర్వహించారు పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ కార్తీకమాసం అనేది శివుడికి, విష్ణువుకు అత్యంత ప్రీతిపాత్రమైన మాసం.కార్తీకమాసం ఈ మాసంలో తెల్లవారుజామున స్నానాలు,చేసి దీపారాధనలు, వన భోజనాలు, పూజలు చేయడం వల్ల జన్మజన్మల పాపాలు తొలగిపోయి ఎంతో పుణ్యం లభిస్తుందని . ప్రతీ సంవత్సరం ఇలా జరిపుకోవడం ప్రజల లో భక్తి భావాన్ని, అధ్యత్మికతను అలవారుచు కుంటారని అన్నారు



వనభోజననకి ఎంతో ప్రాముఖ్యం
వన భోజనానికి ఎంతో ప్రాముఖ్యం వుందనీ కార్తీక మాసంలో ఏదైనా ఒక రోజు మానవుడు ఉండే స్థలం నుండీ దగ్గరలో వున్న దేవాలయం థేగ్యరా ఉండేటువంటి ఉసిరి చెట్టు దగ్గరకు వెళ్ళి చెట్ల క్రింద ఓన భోజనం చేయాలి. . ఉసిరి వృక్షం కింద శివ కేశవుల చిత్ర పటము పెట్టి పసుపు కుంకుమ గంధ పుష్పాదులతో స్వామిని పూజించి, అనంతరం శుచిగా రుచిగా ఆ చెట్ల క్రింద వంటలు చేసి ఓన భోజనాలు చేయాలి. కార్తీక మాసం లో చెట్టు క్రింద ఓన భోజనాలు ఎందుకు చేయాలి అనే



సందేహం కలగవచ్చు.. వనభోజనాలకు ఆధ్యాత్మిక, సంప్రదాయ ప్రయోజనాలే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలు కూడా వుంటాయి. కార్తీక మాసం శీతాకాలంలో వస్తుంది . ఈ కాలంలో వనాలు పచ్చగా కళ కళలాడుతూ వుంటాయి . ఆహ్లాదకరమైన వాతావరణం వుంటుంది. మరియు వనాలలో దేవతలు సంచరిస్తూ ఉంటారని . వనంలో ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం లో భోజనం చేయడం వలన ప్రజలు ఆరోగ్యంగా ఆనందంగా వుంటారు . వనాలలో దేవతలు సంచరిస్తూ వుంటారు కావున వారి కరుణా



కటాక్ష వీక్షణాలు కూడా మనకు లభిస్తాయి వనాలలో వుండే ఉసిరి, మర్రి, వేప, మారేడు మొదలైన వృక్షాల వల్ల వచ్చే గాలి ఎంతో ఆరోగ్యవంతమైనది మరియు పవిత్రమైనది కావున ఈ వన భోజనాల వలన ఆధ్యాత్మికం మరియు ఆరోగ్యం రెండు ప్రయోజనాలు కలుగుతాయి. ధాత్రి (ఉసిరి / ఆమ్లక ) వృక్షం కింద శ్రీ హరిని పూజించి ఓన భోజనం చేయడం వలన ఎంతో పుణ్యం లభిస్తుంది ఎం ఏల్ సి నవీనరెడ్డి అన్నారు....

## బీసీ సంఘాల రాష్ట్ర జేఏసీ కన్వీనర్ గా కె.హనుమంతు ముదిరాజ్

**తెలుగు వెలుగు, పరిగి:నవంబర్ 16**
తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ గా కావలి హనుమంతు ముదిరాజ్ నియమితులయ్యారు.ఆయన నియమాకాన్ని బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆదివారం విద్యానగర్ లోని బీసీ భవన్ లో ప్రకటించి నియామాక పత్రాన్ని అందజేశారు.ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బీసీల డిమాండ్ల సాధన కోసం ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో కలిసి పోరాటం చేస్తానని చెప్పారు.ఈ పదవి నాకు ఇచ్చినందుకు ఆర్. కృష్ణయ్య కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్ టి యు జిల్లా ఉపాధ్యాక్షుని గా గంగిశేట్టి బంగారయ్యా ఎన్నిక

**తెలుగు వెలుగు, చేగుంట ప్రతినిధి నవంబర్ 16,**
ఎస్ టి యు జిల్లా ఉపాధ్యక్షులుగా గంగిశెట్టి బంగారయ్య జెడ్ పి హెచ్ ఎస్ చందాయిపేట ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని. జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.పాండు వి.నర్సింలు, చేగుంట ఎస్ టి యు అధ్యక్షులు పెంటా గౌడ్ ప్రధానకార్యదర్శి మనోహర్ రావు,మండల కార్యవర్గ సభ్యులు



పి.సుధాకర్ కె .సిద్ధిరాములు సిహెచ్ సత్యనారాయణ రఘుపతి, వి.కిషన్, పి. శ్రీనివాస్ పి. సిద్ధి రాములు మహిళా అధ్యక్షులు సిహెచ్ వాణి,ఆర్థిక కార్యదర్శి సలీం , పాల్గొన్నారు, అనంతరం ఉపాధ్యాయ బృందం బంగారయ్యకు శుభాకాంక్షలు తెలిపారు

## గడిసింగాపూర్ లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**తెలుగు వెలుగు, పరిగి:నవంబర్ 16**
పరిగి మండలం గడిసింగాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి సహకారంతో బెన్నూర్ యాదయ్య దంపతులకు 1,00116/- , పట్నం శ్రీనివాస్ దంపతులకు 100,116/- లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు




వెంకట రాములు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కళ్యాణ లక్ష్మి చెక్కుల లబ్ధిదారులు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వెంకట్ రాములు మాట్లాడుతూ..కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం నిరుపేదలకు వరం అని అన్నారు.పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ రాములు, మాణిక్యం, పెంటారెడ్డి, శ్రీనివాస్, చరణ్ ,జైపాల్ రెడ్డి, మైపాల్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వడియారం చెరువులో మొసళ్లకలకలం భయంలోగ్రామస్తులు

**తెలుగు వెలుగు, చేగుంట ప్రతినిధి నవంబర్ 16,**
మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని వడియారం చెరువులో మొసళ్లు సంచారిస్తు న్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో, వరదనీటితో పాటు రెండు మొసళ్లు చేరువు లో వచ్చి చేరాయి అని గ్రామస్తులు అన్నారు. ప్రతిరోజూ చెరువు మీదిగా వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు భయాందోళన చెందుతున్నారు. ఉదయం, సాయంత్రం పొలాలకు వెళ్లేటప్పుడు ఆ రెండు మొసళ్లు కన్పిస్తున్నాయని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు స్పందించి మొనళ్లను వెంటనే పట్టుకోవాలని గ్రామసులు కోరుతున్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి.

- హుజురాబాద్ స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద బీసీ జేఏసీ ఆధ్వర్యంలో.
- బిసి నాయకులు చందుపట్ల జనార్ధన్, సందేల వెంకన్న,



**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్ , నవంబర్ 16,**
ఆదివారం రోజు హుజురాబాద్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీల రిజర్వేషన్ కొరకు ప్లకార్ట్స్ ప్రదర్శన జేఏసీ పక్షాన నిర్వహించని ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి నాయకులు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్ను బీసీలకు అమలు చేసిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసిన ఈ రిజర్వేషన్ వరకు తాము నిరంతర పోరాటం చేస్తామని కూడా ఈ సందర్భంగా ప్రభుత్వానికి తెలియ జేసినారు.ఈ కార్యక్రమంలో చందుపట్ల జనార్ధన్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, సందేల వెంకన్న, ఇప్పకాయల సాగర్, నడిగోటి రమేష్, న్యాయవాది ముష్క శంకర్, తాళ్లపల్లి అమరేందర్, చీకోటి వెంకటరమణ, తొగరు స్వామి, తిప్పారపు భూమయ్య, వంగ గణేష్, గోస్కుల మధుకర్, రావుల రాజేష్, పసుల స్వామి, జూపాక నరసింహాచారి, మామునూరు ప్రవీణ్, ఎండి నజీర్ తదితరులు పాల్గొన్నారు

# ఫలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి

## నారాయణపూర్ నిర్వసితులకు రూ.23.50 కోట్లు మంజూరు హర్షం వ్యక్తం చేస్తు ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



చొప్పదండి నియోజకవర్గంలో గల గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ లో భాగంగా నారాయణపూర్, మంగపేట, చర్లపల్లి(ఎన్ ) గ్రామాలకు చెందిన వారి భూములు, ఇండ్లు ముంపునకు గురైనాయి. గత ప్రభుత్వం నిర్వాసితులకు పరిహారం అందజేయడంలో నిర్లక్ష్యం వహించడంతో పరిహారం కోసం నిర్వాసితులు నిరీక్షించవలసిన. ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపూర్ నిర్వాసితులకు పరిహారం అందజేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం నారాయణపూర్ ముంపు గ్రామాల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిహారం మంజూరు చేయవలసిందిగా కోరారు. అంతేకాకుండా గత ఫిబ్రవరి మాసంలో ఉత్తంకుమార్ రెడ్డిని స్వయంగా నారాయణపూర్ గ్రామానికి తీసుకువచ్చి ఇక్కడి ప్రజల సమస్యను ప్రత్యక్షంగా చూపించారు. దీంతో నారాయణపూర్ నిర్వాసితులకు పరిహారం అందించడం కోసం ప్రభుత్వం.. రూ. 23.50 కోట్లు మంజూరు చేసింది. దీంతో నారాయణపూర్, మంగపేట, చెర్లపల్లి(ఎన్) గ్రామాల్లో ముంపు బాధితులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు నారాయణపూర్, మంగపేట, చర్లపల్లి(ఎన్ ) నిర్వాసితులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. తమ సమస్యలను సహృదయంతో అర్థం చేసుకొని పరిహారం మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఇందుకు కృషిచేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు నిర్వాసితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, బుచ్చన్న, రామిడి రాజిరెడ్డి,బుర్గ గంగన్న, సాగి అజయ్ రావు, సత్తు కనుకయ్య, కర్ర విద్యాసాగర్, తోట సంధ్య, కవిత, వేముల అంజి,బాపు రెడ్డి, మేర్గ కొండయ్య, స్వామి, దికొండ మధు, నగేష్,కొల ప్రభాకర్, మ్యాక వినోద్, మహేష్, గంగివేణి నవిన్, తదితరులు పాల్గొన్నారు.

## (1)దుమ్ము, ధూళి దిక్కు, (2)జైపూర్ సింగరేణి అధికారుల అద్భుత పనితీరు, (3)అవార్డు అందజేయాలంటున్న ప్రజలు,





జైపూర్ మండలంలో ప్రతిష్టాత్మకమైన సింగరేణి సంస్థ 2009వ సంవత్సరంలో జైపూర్ మండలంలోని పెగడపల్లి వద్ద ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అతిపెద్ద ప్రాజెక్టు జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్, సింగరేణి సంస్థకు వందల కోట్ల రూపాయల లాభాలను పవర్ ప్లాంట్ తెచ్చిపెడుతున్న, చెన్నూర్ ప్రాంత ప్రజలకు సింగరేణి అధికారులు దుమ్మును ధూళిని బహుమతిగా అందజేస్తున్నారు, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రధాన గేటు మార్గంలో జాతీయ రహదారి పై దుమ్ము పేరుకపోవడంతో రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రయాణికులు క్రింద పడడం జరుగుతుంది, రోజు పదుల సంఖ్యలో ఫ్లై యాష్ ను తీసుకువెళ్లి లారీలు వెళ్తున్న క్రమంలో దుమ్ము ధూళి విపరీతంగా ప్రజలపై పడుతున్న సింగరేణి అధికారులు పట్టించుకోవడంపై ఈ ప్రాంతంలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, సింగరేణి అధికారుల విషయానికి వస్తే వారికి లక్షలాది రూపాయల జీతాలు ఉండడం చేత వారు సౌకర్యవంతమైన ఏసీ కార్లలో ప్రయాణాలు చేయడంతో పేద ప్రజల కష్టాలు వారి కండ్లకు కనడం కనబడడం లేదని, ఈ దేశంలో సామాన్యులు అంటే ప్రతి ఒక్క వ్యవస్థకు చిన్న చూపు గానే ఉంటుందని కాబట్టి వెంటనే సింగరేణి అధికారులు స్పందించి ఆ ప్రాంతంలో ఉన్న ఇబ్బందులను పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీర్థం పుచ్చుకున్న తాండూరు మండల యువత,

## యువతతోనే సేవాభావంతో కూడిన నిజమైన ప్రజా రాజకీయాలు నిర్వహించబడతాయి, తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ,



బెల్లంపల్లి నియోజకవర్గం, తాండూరు మండలంలో యువకులు పెద్ద ఎత్తున తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. తాండూర్ మండల నాయకులు వాసాల అనిల్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ సిద్ధాంతాలు, తీన్మార్ మల్లన్న పోరాట స్ఫూర్తికి ఆకర్షితులై, బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఆత్మాభిమానంకొరకై ఏర్పడిన పార్టీలో కలిసి పనిచేయాలని నిర్ణయించుకుని ఈరోజు పెద్దఎత్తున యువత తెలంగాణ రాజ్యాధికార పార్టీ లో చేరారని మహేష్ వర్మ అన్నారు. మహేష్ వర్మ మాట్లాడుతూ.. యువత రాజకీయాల్లోకి రావాలని ఆశించిన మొదటి వ్యక్తి తీన్మార్ మల్లన్న అని అన్నారు. యువతరంతోనే నూతన రాజకీయాలకు, ప్రజా రాజకీయాలు, న్యాయమైన, చట్టబద్ధమైన రాజకీయాలు సేవా భావంతో నిర్వహించబడతాయని అన్నారు. మేధావులు, విద్యావంతులు మిమ్మల్ని స్ఫూర్తిగా తీసుకుని స్వచ్ఛందంగా పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. కలిసికట్టుగా ఉంటేనే మన రాజ్యాధికారం మనకు దక్కుతుందని, ఎవరెంతో వారికంత ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. వచ్చేది బీసీల రాజ్యమే అని, పరాయి పార్టీ జెండాలను పక్కనబెట్టి, తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరి కలిసికట్టుగా ముందుకు సాగాలని కోరారు. ప్రజల పక్షాన కొట్లాడే, పోరాడే నాయకులకు, యువతకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్వాగతం పలుకుతుంది స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ లతీఫ్, జిల్లా నాయకులు పదాల శివతేజ, ఇప్ప కిషోర్, మండల నాయకులు చంద్రశేఖర్, స్వామి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన

## ఢిల్లీకి బయలుదేరిన ఎమ్మార్పీఎస్ మండల నాయకులు



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయిపై జరిగిన దాడిని నిరసనగా న్యూ ఢిల్లీ జంతర్ మంతర్ వేదికగా సోమవారం జరగనున్న దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనలో పాల్గొనేందుకు ఎల్కతుర్తి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు ఢిల్లీకి బయలుదేరారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్ మండల మండల కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ కో కన్వీనర్ బొంకూరి కార్తీక్ మాదిగ ఆదివారం కాజీపేట రైల్వే స్టేషన్ నుండి కార్యకర్తల బృందంతో కలిసి ప్రయాణం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉన్నత పదవులు ఉన్నత స్థానాలు పొందిన కూడా కుల వ్యతిరేక ధోరణులు కుల వ్యవక్ష ఇంకా వెంటాడుతూనే ఉన్నాయని అన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడి దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే సంఘటన అని పేర్కొన్నారు దాడిని నిరసిస్తూ రాజ్యాంగ పరిరక్షణ కోరుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమానికి తమ వంతు మద్దతు తెలుపుతూ ఢిల్లీ ప్రదర్శనలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఢిల్లీకి బయలుదేరిన వారిలో ఎమ్మార్పీఎస్ నాయకులు చిలుముల రమేష్ మాదిగ, అడ్డూరి నవీన్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, ప్రశాంత్ మాదిగ, గంగారపు రాజు మాదిగ, మైస ప్రశాంత్ మాదిగ, శనిగరపు వంశీ మాదిగ, బొంకూరి రాజేష్ మాదిగ, క్రాంతి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో..

## కాంస్య పతకం సాధించిన రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థి -అభినందించిన డైరెక్టర్ కల్నల్ రాజాదత్త"





నిన్నటి రోజున జింఖానా గ్రౌండ్స్ హైదరాబాద్ లో జరిగిన 69వ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో 800 మీటర్ల పరుగు పందెంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల, రుక్మాపూర్ కాడేట్ ఎం.హరీష్ పోటీలలో పాల్గొని కాంశ్య పతకం గెల్చుకున్నాడు. ఈ విద్యార్థిని సుమన్, పిఈటి విక్రమ్, జెసిఓ, ఆర్మీ ఇంస్ట్రుక్టర్స్ లను పాఠశాల డైరెక్టర్ కల్నల్ రాజాదత్త, ప్రిన్సిపాల్ వి.లింగయ్య, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ప్రమోద్ లు అభినందించారు.

## మాజీ ఎమ్మెల్యే పైళ్ల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



భువనగిరి మండల పరిధిలోని హన్మాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోటే బిక్షపతి,ముడుగుల ఉపేందర్,మోటే నరసింహ,వడ్డెరి రాజు లకు గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,మాజీ సింగల్ వెండో చైర్మన్ లు ఎడ్ల సత్తిరెడ్డి,బాల్గురి మధుసూదన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవ రెడ్డి,బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్,మండల నాయకులు జక్కా రాఘవేందర్ రెడ్డి,సింగిరెడ్డి నర్సిరెడ్డి,సుబ్బురి రమేష్,బుచ్చాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవానికి హాజరైన గోలి పింగల్ రెడ్డి



బీబీనగర్ మండల పరిధిలోని జైనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ తంతరపల్లి అంజయ్య గౌడ్ శ్రీ అయ్యప్ప స్వామి 18వ పడిపూజ మహోత్సవానికి హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ పడిపూజ మహోత్సవంలో శుక్లాం గురుస్వామి పడి పూజ నిర్వహించగా బీబీనగర్ మండల,భువనగిరి మండల గురు స్వాములు,బండారి ఆగమయ్య గౌడ్,కనకబోయిన రాజ మల్లేష్ మరియు నాయకులు ఎండి మోయిన్,జైనపల్లి గ్రామ పెద్దలు సోమ శ్రీనివాస్,దూడల మధు గౌడ్,నక్కీర్తి హరీష్ ముదిరాజ్,రిపోర్టర్ శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్,ఆర్మూర్ల రాజు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో 18 గొర్రెలు మృతి చెందడం బాధాకరం

### బాధిత కుటుంబానికి అండగా ఉంటాం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట మండలం చోల్లేరు గ్రామంలో 18 గొర్రెలు కుక్కల దాడిలో మృతి చెందగా సంఘటన స్థలానికి వెళ్లి తోటకూర వీరస్వామి విరమ్మ బాధిత కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పరామర్శించారు.ఈ ఘటన జరగటం బాధాకరమని బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా వారికి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి న్యాయం చేయాలన్నారు.

## ముదిగుంట- కాన్కూర్ రోడ్డు అధ్వానం, రోడ్డును ఆక్రమిస్తున్న ముళ్లపొదలు, పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు,



జైపూర్ మండలంలోని ముదిగుంట, మిట్టపల్లి, కాన్కూర్ గ్రామాలకు రాకపోకలు సాగించాలంటే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందాలంటే మొదటగా రోడ్డు సౌకర్యం బాగుండాలి అప్పుడు ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది, ప్రజలు ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్న, వాటి ద్వారా అధికారులు జీతాలు తీసుకుంటున్న క్షేత్రస్థాయిలో వారు అలసత్వం వహించడం వలన అనేక సమస్యలను ప్రజలు ఎదుర్కొంటున్నారు, కాబట్టి ఇప్పటికైనా రోడ్డును బాగుపరిచి ముళ్ళ పొదలను తొలగించాలని, రోడ్డు దగ్గర వరకు రోడ్డు ప్రక్కన ఉన్న భూముల వాళ్లు ఫెన్సింగ్ వేయడంతో రోడ్డు ఇరుకుగా మారుతుందని ప్రభుత్వం నిబంధనలను ప్రకారం రోడ్డును వెడల్పు చేయాలని తద్వారా ప్రయాణికులకు ఉపశమనం కలుగుతుందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

## రాజన్న సిరిసిల్ల జిల్లా మానేరు వాగులో గుర్తుతెలియని మగ మృతదేహం కలకలం

మృతుని వివరాలు గుర్తిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మానేరు వాగులో ఆదివారం 16.11.2025 ఉదయం గుర్తుతెలియని మగ మృతదేహం లభ్యం కావడంతో స్థానికంగా కలకలం రేగింది వాగులో చేపలు పడుతున్న జాలర్లు ఉదయం 07:00 గంటల ప్రాంతంలో మృతదేహాన్ని గుర్తించి వెంటనే తంగళ్ళపల్లి పోలీసులకు సమాచారం అందించారు సమాచారం అందుకున్న వెంటనే తంగళ్ళపల్లి ఎస్ఐ ఉపేంద్ర చారి తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు మృతదేహాన్ని పరిశీలించగా ఆ వ్యక్తి రెండు మూడు రోజుల క్రితమే మరణించి ఉంటాడని అంచనా వేస్తున్నారు వయసు సుమారు 50-60 సంవత్సరాల మధ్యలో ఎత్తు5.3 ఫీట్లు ముఖం కోల ముఖం ధరించిన దుస్తులు బూడిద (గ్రే) కలర్ ప్యాంట్ మరియు మెరూన్ కలర్ జర్కిన్ ధరించి ఉన్నాడు పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని దాని వివరాలు తెలుసుకునే పనిలో ఉన్నారు మృతదేహం ఎవరిది ఆ ప్రాంతానికి ఎలా వచ్చింది దీని వెనుక ఏమైనా అనుమానాస్పద అంశాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## అంబేద్కర్ చెప్పిన సామాజిక న్యాయం లేకుంటే ప్రజాస్వామ్యం నశిస్తుంది

### ప్రతి వెనుకబడిన కుటుంబానికి హక్కులు అందించాలనే బాబాసాహెబ్ సంకల్పం -పన్నాల కొండల్ రెడ్డి (ప్రధాన కార్యదర్శి,బిఆర్ఎస్ పార్టీ,ఘట్ కేసర్ మండలం)





ఘట్కేసర్ లో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి 240వ వారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది. ఆదివారం రోజున ముఖ్యఅతిథిగా పన్నాల కొండల్ రెడ్డి (ప్రధాన కార్యదర్శి బిఆర్ఎస్ పార్టీ,ఘట్కేసర్ మండలం) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ చెప్పిన "సామాజిక న్యాయం లేకుంటే ప్రజాస్వామ్యం నశిస్తుంది" అనే అర్థవంతమైన వాక్యాన్ని కొండల్ రెడ్డి ఉదహరించి,అది కేవలం దళితుల కోసమే కాదు. భారతదేశంలోని ప్రతీ అణగారిన వర్గానికి,ప్రతి వెనుకబడిన కుటుంబానికి హక్కులు అందించాలనే బాబాసాహెబ్ సంకల్పమని స్పష్టం చేశారు. భారతీయులు బ్రిటిష్ ఇండియాలోనే రిజర్వేషన్ల పునాది పొందేందుకు మార్గం సుగమం చేశాయని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ అనేది ఎవరు ఇచ్చిన దానం కాదని,అంబేద్కర్ జ్ఞానం,ధైర్యం,నమ్మకం,అనునిత్యం చేసిన పోరాటం ఫలితంగా దేశానికి లభించిన శాశ్వత సామాజిక న్యాయం వ్యవస్థని కొండల్ రెడ్డి బలంగా తెలియజేశారు. ప్రతి ఒకరికి ఓటు హక్కు ఇచ్చిన సామాజిక న్యాయ కోవిధుడు బాబాసాహెబ్ అంబేద్కర్. అంబేద్కర్ కోసం చేసే ప్రతి కార్యక్రమంలో మా సహాయ సహకారాలు అందిస్తాం అని తెలియజేశారు. ఈ విధమైన కార్యక్రమాలతో ప్రజలని చైతన్య పరుస్తున్న యం. అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల దాసు(అంబేద్కర్ యువజన సంఘం),పి రమేష్ (మాజీ సర్పంచ్,అవుషాపూర్),బొడిగె శ్రీనివాస్ గౌడ్,కె సుదర్శన్ రెడ్డి,ఇ దయాకర్ రెడ్డి,వి నాగరాజు చారి,కె నర్సింగ్ రావు,జి వినయ్ రెడ్డి,ఎండి బురాన్ సబ్,కె సత్యం,ఎం రాజేష్ కుమార్,కడప రవి,బి సురేష్ గౌడ్,ఎస్ కృష్ణం రాజు,బి గణేష్ గౌడ్,సి ఆనంద్,సి నిఖిల్,ఇ విష్ణు,జె అఖిల్,డి శివకృష్ణ,సి ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావం అంకుటి దీక్షతో పనిచేస్తేనే ప్రజలులో గుర్తింపు గౌరవం.

### ప్రజలను చైతన్య పరుస్తున్న పాత్రికేయులకు ఎమ్మెల్యే, పౌరులు శుభాకాంక్షలు. కళ్యాణదుర్గం శాసనసభ్యులు, అమిలినేని, సురేంద్రబాబు. ఘనంగా ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం. సీనియర్ జర్నలిస్టుకు శుభాకాంక్షలు తెలియజేసిన పౌరులు. రాజ్యమేలతున్న నకిలీ జర్నలిజం బాధాకరం. విలువలతో కూడిన జర్నలిజం జాడ కనమరుగు. రాజ్యాంగంలో నాలుగవ స్తంభమే జర్నలిజం. జర్నలిజం యర్నలిజం కాకూడదు. కానరానీ పత్రక పాత్రికేయులు స్వేచ్ఛ.



జర్నలిజం రంగంలో పాత్రికేయులు విధినిర్వహణలో అంకుట దీక్ష అంకితభావంతో ప్రజాహిత సమస్యలు సమాజంలో సమయపాలన లేకుండా పైసా వేతనాలు ఆశించకుండా నిరంతరం త్రికరణ శుద్ధిగా అంకిటిత దీక్షతో నిజాన్ని నిర్భయంగా నిస్వార్ధంగా వార్తలు మలిచే పాత్రికేయులకు కళ్యాణదుర్గం శాసనసభ్యులు ,అమిలినేని, సురేంద్రబాబు ,పౌరులు శు భాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం మండల కేంద్రమైన కుందుర్పిలో ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవంను పాత్రికేయులు ఘనంగా నిర్వహించారు. సీనియర్ జర్నలిస్టులు బోయ, కోదండ రాములు ఈ సందర్భంగా మాట్లాడుతూ. మన బారత రాజ్యాంగంలో నాలుగో స్తంభంగా జర్నలిస్టు పాత్ర ఎనలేనిదని చెప్పారు. జర్నలిస్టుల సమస్యలు పరిరక్షణ కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టుల స్వేచ్ఛను ఎవరైనా కాలరాస్తే సహించే ప్రశక్తి లేదని అన్నారు. జర్నలిస్టుల విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారికి ముందుగా ఘన నివాళు లర్పించారు. జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలని ,ఎపి డబ్ల్యుయుజె యూనియన్ , జిందాబాద్ అని నినాదాలు చేశారు. సమాజంలో విశ్వానికి వార్తలు చేరవేయడం లోను, వార్తలు సేకరించడంలోను ఎండ ,వాన అనక , ప్రజా సమస్యలే తన సమస్యగా భావించి, జర్నలిస్టులో ముందుకు వెళు తుంటారని ఈ సందర్భంగా గుర్తు చేశారు, వాస్తవానికి దగ్గరగా అవస్తవాలకు దూరంగా, వార్తలు మలచడంలో, వాస్తవాల పట్ల అదరకుండా బెదరకుండా మలచడమే తమ నైజం అని, తమ బాధ్యత జవాబు దారితనం మరింత పెరిగింది అన్నారు. జర్నలిజం అంటే వాస్తవ ఘటనను నిర్భయంగా నిజాయితీగా నిక్కచ్చిగా, వార్తలును మలచడమే జర్నలిజం అన్నారు. అనంతరం పౌరులు ఏ ,తిప్పే స్వామి, వి, వెంకటస్వామిలు, ఆతావుల్లా, సీనియర్ పాత్రికేయులు ,బోయ, కోదండరాములకు పత్రికా ప్రపంచ స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సమాజంలో ప్రజలను చైతన్య ప్రసన్న పాత్రికేయులు అందరికీ ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపారు. సమాజంలో జర్నలిజం ఎర్నలిజం కాకూడదని అన్నారు. మన భారత రాజ్యాంగంలో నాలుగవ స్తంభం జర్నలిజమే అని, జర్నలిజం సేవలు ఎనలేని కొనియాడారు. సంఘంలో ఆటవిక రాజ్యం కొనసాగకుండా పరిరక్షణ జర్నలిజంతోనే సాధ్యమని, బాధ్యత అన్నారు. సమాజంలో జర్నలిజం లేకపోతే అటవిక రాజ్యం కొనసాగేదని గుర్తు చేశారు. విలువలతో కూడిన జర్నలిజం నేడు జాడ కనుమరుగు అతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రాజ్యమేలుతున్న నకిలీ జర్నలిజం కొనసాగడం బాధాకరమైన విషయం అన్నారు. పత్రికా స్వేచ్ఛలో లోపించిన ప్రజాస్వామ్యం అసంపూర్ణమని చెప్పారు. కలం గలానికి స్వేచ్ఛ ఉన్నప్పుడే అది నిజాన్ని నిర్భయంగా నిస్వార్ధంగా పాత్రికేయులు వార్తలు ప్రజల ముందు ఉంచగలగారన్నారు. పాత్రికేయులు ఎవరైతే విధుల పట్ల అంకిత భావంతో పనిచేస్తారో అలాంటి వారిని ప్రజలు, పౌరులు, మేధావులు ఘనంగా సత్కరిస్తారన్నారు. విలువలతో కూడిన జర్నలిజం జాడ కనబడదు కావడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. ప్రజలను చైతన్య పరుస్తున్న పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపిన పౌరులకు సీనియర్ జర్నలిస్ట్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## దండేవారిపల్లె నూతన రామాలయ దేవస్థాన ప్రారంభోత్సవ హెూమంలో పాల్గొన్న యనమల మదన్





లక్కిరెడ్డిపల్లి మండలం మర్రిచెట్టు వద్ద ఉన్న దండేవారిపల్లెలో నూతనంగా నిర్మించిన రామాలయ దేవస్థానం ప్రారంభోత్సవ హెూమం కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదన్మోహన్ పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలలో ఉండి రామాలయ దేవస్థాన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టమని పేర్కొన్నాడు పూజా కార్యక్రమంలో తీర్థ ప్రసాదాలు స్వీకరించి నవగ్రహా పూజ లో పాల్గొన్నాడు దండేవారిపల్లె ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు బాణాసంచా కాలుస్తూ పూలు చల్లుతూ ఘనంగా యనమల మదన్మోహన్ కు స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో కుంజారపు జయరాం, దేవనాద్ రెడ్డి, మండల రామాంజనేయులు, కావలి ఆంజనేయులు, టీచర్ ఆదిమూలం, రామచంద్ర,రౌతు శివశంకర్, కావలి కిరణ్, నాగార్జున రెడ్డి, మల్లీ, లడ్డు, వీరయ్య, వెంకటరమణ, పాపయ్య,దేవనాథరెడ్డి, సిద్ధక వెంకటరామిరెడ్డి టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## వివాహా వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గారు....



తలకొండపల్లి మాజీ ఎంపీపీ లక్ష్మిదేవి రఘురాములు గారి కూతురు వివాహా వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గారు...
ఈ కార్యక్రమంలో వెల్దండ మండల మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ సర్పంచులు పవన్ కుమార్ రెడ్డి, జ్యోతయ్య, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు నాగులు నాయక్, తలకొండ పల్లి మండల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,మాజీ మార్కెట్ డైరెక్టర్ సురమల్ల సుభాష్ విరేశం, సుధాకర్, తదితరులు ఉన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ - ఉప్పల వెంకటేష్ అన్న సహకారంతో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం:





ఈరోజు కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మండలంలోని తుర్కలపల్లి గ్రామం కొండ్రెడ్డి పెంటయ్య గారు అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తుర్కపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు %ం% మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ అన్న గారు మృతురాలు కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బీసీ మహా సభ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్,దారమోని గణేష్,ఐలా శేఖర్ గౌడ్,వీరపాకుల నాగరాజు, మట్టా కృష్ణయ్య,కొంగళ తిరుపతి, పరిశరాములు,నరసింహ, మల్లేష్,నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతుకు ఆర్థిక సాయం అందజేత



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మ పెల్లి గ్రామానికి చెందిన కూస రామిరెడ్డి అనే రైతు పాడి గేదలు కరెంట్ షాక్ తో చనిపోగా రైతుకు భరోసాగా సెస్ సంస్థ ద్వారా 80000 రూపాయల చెక్కును సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి అందజేశారు సెస్ సంస్థ రైతులకు అన్ని విధాల సహకరిస్తుందని ఆపద సమయంలో రైతులకు మరియు విద్యుత్ వినియోదారులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నామని సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి అన్నారు ఇది సహకార సంస్థ అని దీనిని కాపాడుకునే బాధ్యత వినియోగదారులు అందరికీ ఉందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో విద్యుత్ గ్రామ ప్రతినిధులు అమరం భాస్కర్ రెడ్డి చెంచు రాంరెడ్డి లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ లైన్మెన్ రాములు సిబ్బంది సురేష్ గ్రామ పెద్దలు గోగు ప్రతాపరెడ్డి దొంతరవేణి శ్రీనివాస్ నల్ల గోవర్ధన్ కదిరే శ్రీనివాస్ వెంగలి తిరుపతి గొర్రె శ్రీనివాస్ శీతల మోహన్ లు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహెూత్సవం



గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్లో ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహెూత్సవం భక్తి పూర్వకంగా నిర్వహించబడింది. ఈ ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ శ్రీమతి మేకల సునీత రాము యాదవ్ హాజరై పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధ్వజస్తంభ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తనవంతుగా 1 లక్ష రూపాయలను ఆర్థిక సహాయంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు
ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి, అనంతరం దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులను ఆశీర్వదించారు. ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఎంతో అంగరంగ వైభవంగా జరిగింది.
భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ వేడుక ప్రాంత ప్రజల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు బాలరాజు, కనకయ్య, మల్లేష్, నరసింహ, నాగరాజు, రామచందర్, సిద్దులు, సుధామ, రవి, అశోక్, స్థానిక భక్తులు, మహిళా సంఘాలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాలుగు రోజులుగా తిరుగుతున్న నా కంప్లైంట్ తీసుకోరా

## ఒక్కతూరిగా ఉలిక్కిపడ్డ రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్ రక్షికబటులు నా భర్తను నాకు తెచ్చి ఇవ్వండి.. లేకపోతే నన్ను ఇక్కడే చంపేయండి. అంటున్నా యాస్మిన్ రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్ గేటు వద్ద పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన యాస్మిన్




అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని సెట్టిగుంట గ్రామపంచాయతీ లో శెట్టిగుంట ప్రాంతానికి చెందిన షేక్ యాస్మిన్ అనే మహిళ 2023లో అప్సర వ్యక్తిని వివాహం చేసుకున్నది.. వివాహం చేసుకున్న కొద్ది రోజులకు జీవనొపాధి కోసం కువైట్ కి వెళ్లడం జరిగినది.. ఈనెల తన భర్త కువైట్ నుండి ఇండియాకు వస్తున్నాను అని చెప్పి దాదాపు నెల కావస్తున్న నా భర్త ఆచూకీ తెలివైపోవడం తో, ఊరి పెద్దలను అడగ్గా నీ భర్త రెండో పెళ్లి చేసుకున్నాడు.. దానికి మేమే హామీ ఇచ్చాము అని శెట్టిగుంట పెద్ద మసీదు పెద్దలు చెప్పుకు వచ్చారు అంటూ ఇక నీకు.. నీ భర్తకు సంబంధం లేనట్టే అని చెప్పినట్లు, ఆమహిళా తెలియజేసింది.. అది తెలిసిన వెంటనే నేను గత నాలుగు రోజుల నుండి రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్న తనకు న్యాయం జరగట్లేదని మదనపడుతు సదరు మహిళ యాస్మిన్ రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్ ఎదురుగా పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేసింది.. నిప్పును వెలిగించుటకు అగ్గిపెట్టిని తీస్తుండగా గమనించిన కానిస్టేబుల్ ఆమెను పట్టుకొని కాపాడారు... అయినా కూడా ఆ మహిళ స్టేషన్ ఎదురుగా కూర్చొని ధర్నాకు దిగి తనకు న్యాయం జరిగేదాకా ఇక్కడ నుండి కదిలేదే లేదని చెప్పడం జరిగింది.. ఈ విషయంగా ముస్లిం పెద్దలు కలగజేసుకొని ఆ అమ్మాయికి హామీ ఇచ్చి, రేపటి లోగా నీకు అన్యాయం చేసిన వారిని విచారించి వారి మీద తగిన చర్యలు కచ్చితంగా తీసుకుంటామని చెప్పుకొచ్చారు అంతేకాక రైల్వే కోడూర్ సీఐ ఏం సుందర్ రావు ఆ బాధ్యురాలికి హామీ ఇవ్వడం జరిగింది, అమ్మాయి భర్త తనని మోసం చేసే వ్యక్తిత్వం కాదని తనని కిడ్నాప్ చేసి నా భర్తకు మరో పెళ్లి చేశారని ఇందులో ముఖ్యభాగస్తులు మసీదు పెద్దలు మరియు మా భర్త కుటుంబ సభ్యులు ఉన్నారని బాధ్యురాలు చెప్పుకొస్తున్న ది, నా భర్తను వెంటనే వారి నుంచి విడుదల చేసి నాకు అప్ప చెప్పాలని లేకపోతే నేను రైల్వే కోడూరు నడి రోడ్డు మీద పెట్రోల్ పోసుకుని కాల్చుకొని ఆత్మ చేసుకుంటానని మీడియా ముఖంగా చెప్పడం జరిగింది..

# ఈనెల 18న ఎస్ కే బి ఆర్ కళాశాలలో ఏపీ డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహణ



డిపార్ట్మెంట్ ఆఫ్ స్కీల్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ వారి అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఏపీ ఎస్ ఎస్ డి సి) మరియు ఎస్.కే.బి.ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, మాచర్ల వారి అధ్వర్యంలో ఈనెల 18న జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు.

పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఈ. తమ్మాజి రావు, ఎస్.కే.బి.ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, డా.జే.లక్ష్మి కుమారి మాట్లాడుతూ, ఈ నెల 18-11-2025(మంగళవారం)వ తేదిన, ఎస్.కే.బి.ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, మాచర్ల , పల్నాడు జిల్లా నందు జాబ్ డ్రైవ్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ డ్రైవ్ లో మాచర్ల నియోజకవర్గ పరిసర ప్రాంత యువతీ,యువకులు అందరూ పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనవలసిందిగా మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు. ఈ జాబ్ మేళాకు సుమారు 10 రకాల ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయి, ఉదాహరణకు వి చేంజ్ సొల్యూషన్ బీడ్ అలర్ట్, ఆర్ఎస్ ఇన్ఫోకాం సొల్యూషన్, హెటిరో డ్రగ్స్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, పేటియం, యం.ఆర్.ఎఫ్ టైర్స్, ఇన్నోవే సోర్స్, టి.వి.ఎస్ బ్యాటరీ, టాటా ఎలక్ట్రానిక్స్ మరియు స్పందన స్ఫూర్తి ఫైనాన్షియల్ లెమిటెడ్ వంటి పలు రకాల కంపెనీలు హాజరవుతున్నాయి అని తెలియజేశారు. జీతం వారి విద్యార్హతను బట్టి సుమారు 12,000 %-% 35,000 వెల రూపాయల వరకు ఉండవచ్చని తెలిపారు.

ఈ జాబ్ డ్రైవ్ కు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బి.టెక్, డిప్లొమా, ఫార్మసి, మరియు పి.జి విభాగముల వరకు చదువుకున్నటు వంటి 18-35 సం౹౹ల వయసు గల నిరుద్యోగ యువతి యువకులు వారి యొక్క బయోడేటా లేదా రెజ్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ కార్డు నకలు మరియు పాస్ పోర్ట్ ఫోటో తో నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కాగలరు.

చిరునామా: తేది :18-11-2025(మంగళవారం)

సమయం:- ఉదయం 9:00 నుండి సాయంత్రం 04:00 వరకు ఇంటర్వ్యూలు జరుగును.

స్థలం :ఎస్.కే.బి.ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, మాచర్ల , పల్నాడు జిల్లా

సంప్రదించవలసిన నంబర్లు: ఆర్. కిరణ్ నాయక్ :7842747682, శ్రీకాంత్:9492158153.

ఔత్సాహిక యువతీ యువకులు ముందుగా %ట్ట్రజూం://ఋఅజూబఅఋఎ.ఖజూ.స్త్రశీజ.అఅ /బంవతీ-తీవస్త్రఱర్‌తీష్‌ఱశీఅ% అనే వెబ్ సైట్ నందు రిజిస్టర్ చేసుకోగలరు. మరిన్ని వివరములకు పైన తెలిపిన నంబర్లను సంప్రదించగలరు.


గమనిక: రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోనటువంటి యువతీ యువకులు జాబ్ డ్రైవ్ జరుగు ప్రదేశం నందు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని గమనించగలరు.

## శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 32వరోజు అన్నదాన కార్యక్రమంలో ఓగిరెడ్డి శ్రీనివాసరెడ్డి శ్రీమతి వరలక్ష్మి దంపతులు చేతులు మీదుగా స్వాములుకి అన్నదానం



తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు.32వరోజు అన్నదానకార్యక్రమంలో భాగంగా ఓగిరెడ్డి శ్రీనివాసరెడ్డి శ్రీమతి వరలక్ష్మి దంపతులు వారి కుమారుడు1.హరికేశవ రెడ్డి శ్రీమతి సత్యవతి దంపతులు కుమారుడు2.సుధాకర్ రెడ్డి శ్రీమతి నాగదీపికా దంపతులు వారి మనవడు1.నిఖిల్ సాయిరెడ్డి2.తనూష్ రెడ్డి3.సాత్విక్ శాస్త రెడ్డి మనవరాలు రోషిణి మరియు వారి కుటుంబసభ్యులుతో స్వాములు కి అన్నదానం జరిపించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి(గురుస్వామి)మాట్లాడుతూ ఈ రోజు అన్నదానంలో సుమారుగా 130 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు....

# బీదగాని గంగయ్య మనవరాలు ఛాయా శ్రీ కేశఖండన కార్యక్రమంలో పాల్గొన్న యనమల మదన్మోహన్



లక్కిరెడ్డి పల్లి మండలం పాలెం గ్రామం ఎగువ గొల్లపల్లి కు చెందిన టిడిపి నాయకుడు బీదగాని గంగయ్య ఆహ్వానం మేరకు కేశఖండన కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల టిడిపి ఇన్చార్జ్ యనమల మదన్మోహన్ పాల్గొని ఛాయాశ్రీని బాగా చదువుకుని అమ్మానాన్నలకు తాతయ్యకు మంచి పేరు తీసుకురావాలని దీవించాడు యనమల మదనకు శాలువా కప్పి దండ వేసి ఘనంగా స్వాగతం పలికారు బీద గాని గణేష్, సుశీల పుత్రిక ఛాయా కేశఖండన కార్యక్రమం సందర్భంగా మండల టిడిపి నాయకులు కార్యకర్తలు గంగయ్య బంధువులు స్నేహితులు విందు భోజన కార్యక్రమంలో పాల్గొని చిన్నారి ఛాయా శ్రీ ని అందరూ దీవించారు ఈ కార్యక్రమంలో సుంకారపు జయరాం, దేవనాథరెడ్డి, పాపయ్య, సిద్ధక వెంకట్రాంరెడ్డి, కావాలి ఆంజనేయులు రైతు శివ శంకర్, మల్లి నాయుడు, మండ్ల రామాంజనేయులు, టీచర్ ఆదిమూల రామచంద్ర,పండు, మల్లీ, రమణ, ధనుంజయ, గంగయ్య, చింతకుంటపల్లి బాబు ,వెంకటేష్, మల్లికార్జున, రాజు, కావలి కిరణ్ టిడిపి నాయకులు కార్యకర్తలు గంగయ్య బంధుమిత్రులు ఊరి ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మీడియా మిత్రులకు జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



ప్రభుత్వాలు, ప్రజల మధ్య వారిధిగా నిలబడి, సమాజంలోని రుగ్మతలపై అక్షరమనే ఆయుధంతో విజయం సాధిస్తూ ప్రజలకు నిజమైన సేవ అందిస్తున్న మీడియా మిత్రులందరికీ పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం పత్రికా దినోత్సవం సందర్భంగా తన హృదయపూర్వక జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల లో జరిగిన యస్సేరైటింగ్ పోటీలు



బాలల దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్సే రైటింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో జవహర్ లాల్ నెహ్రూ గురించి వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామానికి చెందిన బాలబోయిన నాగ దివ్య చక్కటి వ్యాసం వ్రాసి ప్రథమ బహుమతి గెలుచుకోగా మరికొంతమంది విద్యార్థులు ద్వితీయ తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. వారికి స్కూల్ ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... నేటి బాలలే రేపటి పౌరులు అని, ఆందరూ నెహ్రూ బాటలో నడవాలని, స్కూల్ కి, తల్లితండ్రుల కు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.

# నేడు పట్లవీడు లో జరుగనున్న అయ్యప్పస్వామి వారి మహా పడిపూజా మహోత్సవం




నేడు అనగా సోమవారం రాత్రి 7 గంటలకు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజా మహోత్సవం, హరిహర సుత భజన బృందం నరసరావుపేట వారి భజన కార్యక్రమం ఎఅనంతరం రాత్రి 11 గంటలకు అగ్నిగుండం కలదు. కావున భక్తులు మరియు స్వాములు భవాని స్వాములు సకల మాలధారులు విచ్చేసి, భిక్షం సేకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వెల్దుర్తి మండల టిడిపి సీనియర్ నాయకులు బత్తుల అంకమరావు, బత్తుల నాగరాజు స్వామి (పట్లవీడు) తెలియజేశారు.

# గ్రంథాలయ వారోత్సవాల్లో చిత్రలేఖనం పోటీలు.





ద్వారకాతిరుమల శాఖా గ్రంథాలయం లో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఆదివారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ద్వారకాతిరుమల సంస్కృత ఉన్నత పాఠశాల కాంతారావు మాస్టారు జడ్జిగా వ్యవహరించారు. ఈ పోటీలలో జడ్పీహెచ్ స్కూల్, సంస్కృత ఉన్నత పాఠశాల, శ్రీనివాస స్కూల్, సెన్స్ జేవియర్ స్కూల్, గురుకుల పాఠశాల, శశి స్కూల్, డిపాల్ స్కూల్, న్యూ కీర్తి స్కూల్ విద్యార్థులు కలిపి మొత్తం 72 మంది విద్యార్థులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు , మెడల్స్ కు స్పాన్సర్ చేసిన రామాయణం కేశవాచారి . ఈ కార్యక్రమంలో సెయింట్ జేవియర్ స్కూల్ మాస్టర్ బి. ఏసు రత్నం, నాగరాజు, గురుకుల పాఠశాల టీచర్ జ్యోతి, గ్రంథాలయ అధికారి ఎన్ సి హెచ్ రామకృష్ణ, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456